

కుంతియా మాటలు నమ్మొద్దు : కోమటిరెడ్డి సోదరులు

వివరాలు ప్రధాన సంచిక 5లో...

ఈనాడు
ఘుమఘుమలాడే కమ్మని వంటకాల తయారీ..!
'ఈనాడు', 'ప్రియ' సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

వివరాలు: 16 లో

ఈనాడు సూర్యాపేట
గురువారం 17 ఆగస్టు 2017 16 పేజీలు



మోత్కూరు వ్యవసాయ మార్కెట్లో ధాన్యం తూకం

కుమ్మక్కు కుదరదు.. దందా సాగదు

- పంట అమ్మకంలో రాష్ట్రంలో ఇక ఒకే లైసెన్స్ విధానం
- ఎక్కడి వ్యాపారైనా మార్కెట్ యార్డుల్లో కొనుగోళ్లకు అవకాశం

మోత్కూరు – న్యూస్‌టుడే

వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో కొనుగోలుదారులు కుమ్మక్కై, దందాలు నడిపి రైతుల పంట ఉత్పత్తులకు తక్కువ ధరలు చెల్లించే విధానానికి రాష్ట్ర ప్రభుత్వం చరమ గీతం పాడనుంది. కొత్త లైసెన్స్ విధానాన్ని ప్రవేశపెడుతూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. కొనుగోలుదారులు మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఏదో ఒక చోట అనుమతి తీసుకుని ఉంటే రాష్ట్రంలోని ఏ మార్కెట్లోనైనా కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయితే దీన్ని అమలు చేసే క్రమంలో

(మిగతా 7లో)

శివ.. శివా..!

ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే ప్రముఖ పుణ్య క్షేత్రంగా.. రెండో శ్రీశైల క్షేత్రంగా గుర్తింపు పొందిన నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం కొంత కాలంగా వివాదాల్లో చిక్కుకుంటోంది. మితిమీరిన రాజకీయ జోక్యం, సిబ్బంది అవినీతి కలిసి దేవస్థాన ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. పలు వివాదాల నేపథ్యంలో ఆలయానికి నూతన ఈవోగా అంజనారెడ్డి ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. ఏటా రూ.కోట్లలో దేవాలయానికి రాబడి వస్తున్నా కనీస మౌలిక వసతులు కల్పించలేకపోతున్నారని భక్తులు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేవాలయంలోని సమస్యలపై 'ఈనాడు' ప్రత్యేక కథనం.

ఈనాడు, సూర్యాపేట-న్యూస్‌టుడే, నార్కట్‌పల్లి

- పవిత్రతను కాపాడితేనే మనుగడ!
- రాజకీయ జోక్యం తగ్గితేనే అవినీతికి అడ్డుకట్ట
- 'చెర్వుగట్టు' ఆలయ నూతన ఈవోకు సమస్యల స్వాగతం

ఏడాదికి రూ.7 కోట్ల నుంచి రూ.9 కోట్ల వరకు ఆదాయం వస్తున్నా చెర్వుగట్టు దేవాలయంలో మాత్రం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన తయారయ్యాయి. ఇక్కడకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. సోమ, శుక్రవారాల్లో భక్తుల సంఖ్య రెట్టింపుగా వస్తుండగా..ఏటా రథ సప్తమి సమయంలో జరిగే జాతరకు దాదాపు లక్ష వరకు భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుంటారు. అయినా ఇప్పటికీ క్షేత్రంలో భక్తులకు కనీస అవసరమైన తాగునీరు అందని ద్రాక్షగానే మారింది. మరుగుదొడ్ల సమస్య తీవ్రంగానే ఉంది. ప్రస్తుతమున్న మరుగుదొడ్లు కేవలం



వేయి మంది వరకే సరిపోతాయని...పండుగలు, అమావాస్య లాంటి పర్వదినాల్లో భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తే వారు ఇబ్బందులు పడుతున్నారని.. దేవస్థాన సిబ్బందే 'ఈనాడు'కు వెల్లడించడం ఇక్కడి దుస్థితికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా ఈ సమస్యలను నూతన ఈవో పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.

టెండర్ల నిర్వహణలో లోపించిన పారదర్శకత

గుట్టపైన భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పలు దుకాణాల యజమానులు టెండరు డబ్బులను దేవస్థానానికి చెల్లించడం లేదు. నిబంధనల ప్రకారం దుకాణాల టెండర్లలో పాల్గొన్న వారు టెండర్

(మిగతా 7లో)

రాజకీయ జోక్యం

గుట్టపైన ఏ అభివృద్ధి పనులు చేయాలన్న రాజకీయ అనుమతి తప్పనిసరిగా మారింది. ఇక్కడ అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా నేతలు స్పందించకపోవడానికి కారణం వారికి నెలనెలా పెద్ద మొత్తంలో దేవాలయ అధికారుల నుంచి ముడుపులు ముడుతున్నాయనేది బహిరంగ రహస్యమే. అందుకే ఇక్కడ ఏం జరిగినా ప్రశ్నించడానికి ఎవరూ ముందుకు రారు. ఓ ప్రజాప్రతినిధి కనుసన్నల్లోనే ఈ బాగోతం జరుగుతుండటంతో అధికార యంత్రాంగమూ ఇటు వైపు చూడటం లేదు. రాజకీయ జోక్యం తగ్గితేనే క్షేత్రంలో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



వేపలసింగారంలో..

పిల్లలకు టీకాలు వేయించండి

తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లల్లో ప్రాణాంతకమైన తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు గురువారం నుంచి టీకాల కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా మొదలుకానుంది. జిల్లా వైద్యారోగ్యశాఖ ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసింది. సెప్టెంబర్ 25 వరకు ఈ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తారు.

వివరాలు.. 16లో





ఆ నిల్వలు ఏమయ్యాయి..?

- ఆచూకీ లేని రూ.కోటి విలువైన సీఎంఆర్ ధాన్యం
- మిల్లు భాగస్వాముల మధ్య విభేదాలతో అక్రమం వెలుగులోకి..
- గోదామును సీజ్ చేసిన అధికారులు

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే:

సర్కారు కళ్లు కప్పి దాచుకున్న దాదాపు కోటి రూపాయల విలువైన కస్టమ్ మిల్లింగ్ ధాన్యం నిల్వ చేసిన గోదాము నుంచి మాయమైన ఘటన ఇది. మిల్లు భాగస్వాముల మధ్య విభేదాలతో ఈ అక్రమ నిల్వల వ్యవహారం అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో వారు ఆ గోదామును సీజ్ చేశారు. మేళ్లచెరువుకు చెందిన లక్ష్మీ శ్రీనివాస పార్‌బాయిల్డ్ మిల్లుకు 2014-15 సంవత్సరంలో అధికారులు కస్టమ్ మిల్లింగ్ కోసం ధాన్యం అప్పగించారు. ఈ ధాన్యంలో కొంత మేరకు బియ్యంగా మరఆడించి అప్పగించారు. మరో రూ.99 లక్షల విలువైన



హుజూర్‌నగర్‌లో లక్ష్మీగణపతి గోదాములో ధాన్యం నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

బియ్యం అప్పగించాల్సి ఉంది. దీనిపై అధికారులు అనేక మార్లు నోటీసులు ఇచ్చినా మిల్లు నిర్వాహకులు స్పందించ లేదు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఇటీవల వారిపై క్రిమినల్

(మిగతా 7లో)

విద్యుదాఘాతంతో రైతు మృతి

వేములపల్లి, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురై రైతు మృతి చెందిన సంఘటన బుధవారం వేములపల్లి గ్రామ పంచాయతీ పరిధికి చెందిన బుగ్గబాయిగూడెంలో చోటు చేసుకుంది. మృతుని భార్య భూలక్ష్మి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పుట్ట నాగేష్(32) తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ పని చేయకపోవడంతో మరమ్మతు చేయించడం కోసం మోటార్‌కు ఉన్న విద్యుత్తు సరఫరా తొలగించడానికి పక్కనే ఉన్న విద్యుత్తు నియంత్రిక వద్దకు వెళ్ళారు. విద్యుత్తు సరఫరాను నిలుపు చేసే క్రమంలో ఎర్త్ రావడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. నాగేష్ అకాలమరణంతో ఇద్దరు చిన్నారులు శివ, వర్ష అనాధాలుగా మారారని గ్రామస్థులు సైతం కంటతడి పెట్టారు.



నాగేష్ దాచిన చిత్రం

మృతుడి కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే పరామర్శ

విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన పుట్ట నాగేష్ మరణ వార్త తెలుసుకున్న ఎంపీ గుత్తాసేఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే భాస్కర్‌రావ్‌లు అతని భౌతికకాయాన్ని సందర్శించి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. వారివెంట ఎంపీపీ రవీణా కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

ఎంపీటీసీ సభ్యురాలి భర్తపై హత్యాయత్నం

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: మేళ్లచెరువు ఎంపీటీసీ(2) సభ్యురాలు బత్తుల రమాదేవి భర్త నాగరాజుపై బుధవారం ఉదయం హత్యాయత్నం జరిగింది. బాధితుడి భార్య రమాదేవి, మేళ్లచెరువు ఎస్సై రవికుమార్ తెలిపిన కథనం ప్రకారం.. మేళ్లచెరువులో తన బాబాయి నాగసాంబయ్య ఇంటికి నాగరాజు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరిగి వస్తుండగా.. వేపలమాధారం క్రాస్ రోడ్డు వద్ద అతనిపై కొందరు వ్యక్తులు కత్తులు, గొడ్డళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో నాగరాజు తలకు, చేతికి బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతన్ని హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించారు. నాగరాజుకు ఎన్నెస్పీకి చెందిన వారికి మధ్య కొంత కాలంగా స్థల వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో నాగరాజు హైకోర్టును ఆశ్రయించారు. నెల రోజుల నుంచి ఎమ్మార్పీఎస్‌కు చెందిన కొందరికి, నాగరాజుకు మధ్య ఇదే స్థలం విషయంలో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో పోలె దేవాతో పాటు మరి కొంత మంది తన భర్తపై హత్యాయత్నం చేశారని పేర్కొంటూ రమాదేవి మేళ్లచెరువు ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు 11 మంది ఎమ్మార్పీఎస్ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. ఈ ఘటనా స్థలాన్ని డీఎస్పీ రమణారెడ్డి సందర్శించారు. ఘటనపై విచారించారు. ఈ క్రమంలో వివాదాస్పద స్థలం వద్ద పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	76–00	78–00
రిటైల్	90–00	93–00
డ్రెస్డ్	126–00	135–00
స్కిన్‌లెస్	149–00	158–00

అంతర్జాతీయ క్రీడాకారులుగా గురుకుల విద్యార్థులు

- రెండు క్రీడా అకాడమీల ఏర్పాటు
- 'న్యూస్‌టుడే'తో టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ క్రీడల అధికారి రామలక్ష్మయ్య



ఆలేరు, న్యూస్‌టుడే: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు/కళాశాలు పిల్లలకు చదువులతో పాటు సహ విద్యాంశాలలోనూ తర్ఫీదు ఇస్తున్నాం.. ఇతర విద్యాసంస్థల పిల్లలకు దీటుగా విధంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నాం. టీడబ్ల్యూఆర్ఎస్ సంస్థ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ప్రోత్సాహంతో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లోనూ రాణించేలా దృష్టి కేంద్రీకరించాం.. ఇందులో పూర్తి స్థాయిలో సఫలీకృతులం అవుతున్నాం. రానున్న కాలంలో మరిన్ని అత్యుత్తమ ఫలితాలతో ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్) క్రీడల అధికారి జె.రామలక్ష్మయ్య చెప్పారు. 'న్యూస్‌టుడే' ఆయనతో ముఖాముఖి నిర్వహించింది. ఆ వివరాలు మీకోసం..

న్యూ: తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ గురుకుల పాఠశాలలు ఉన్నాయి?

రామలక్ష్మయ్య: రాష్ట్ర వ్యాప్తంగా 230 పాఠశాలలు, 30 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు లక్షా ముప్పై వేల మందికి పైగా విద్యారులు చదువుతున్నారు.

న్యూ: క్రీడా పరంగా తీసుకుంటున్న చర్యలు ఏమిటీ..?

రామలక్ష్మయ్య: చదువుల్లో మా సంస్థ పిల్లలు ముందున్నారు. క్రీడల్లోనూ ముందుంచేందుకు తీసుకుంటున్న ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి.

న్యూ: ఎలాంటి క్రీడాంశాలలో విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తున్నారు.?

రామలక్ష్మయ్య: అన్నిరకాల క్రీడల్లో విద్యార్థులను నిష్ణాతులను చేయాలని మాసంస్థ కార్యదర్శి సంకల్పించారు. దాదాపుగా విద్యార్థులు ఆసక్తిని కనబర్చే క్రీడల్లో ప్రోత్సహిస్తున్నాం. తర్ఫీదు ఇస్తున్నాం.

న్యూ: సంస్థ పరంగా చేపడుతున్న క్రీడా పోటీలు ఎలా ఉన్నాయి?

రామలక్ష్మయ్య: ఏటా సంస్థ పరంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నాం. పాత పది జిల్లాలను నాలుగు జోన్లుగా విభజించాం. మొదట జోన్ల వారీగా.. అనంతరం రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నాం.

న్యూ: నాలుగు జోన్లలో ఏయే జిల్లాలను చేర్చారు?

రామలక్ష్మ్యయ్య: పాత జిల్లాల ప్రాతిపదిక నాలుగు జోన్లను ఏర్పాటు చేశాం. 1వ జోన్‌లో ఆదిలాబాద్, కరీంనగర్, 2వ జోన్‌లో ఖమ్మం, వరంగల్, 3వ జోన్‌లో హైదరాబాదు, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్, 4వ జోన్‌లో నిజామాబాదు, మెదక్ జిల్లాలను చేర్చాం.

న్యూ: మీ పాఠశాలల విద్యార్థులు ఎలాంటి విజయాలను సాధిస్తున్నారు?

రామలక్ష్మయ్య: ప్రధానంగా రెండు రకాలుగా క్రీడా పోటీలలో పాల్గొంటున్నారు. మొదటిది టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ సంస్థ లోపల కాగా, రెండోది సంస్థ బయట ఆటల పోటీల్లో పాల్గొంటున్నారు. పోటీలలో మా విద్యార్థులు చక్కగా రాణిస్తున్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికవుతున్న రాష్ట్రజట్లలో మా విద్యార్థులు సగానికిపైగా ఉంటున్నారు.



జె.రామలక్ష్మయ్య

న్యూ: విద్యార్థులకు క్రీడల్లో ప్రత్యేక శిక్షణలు ఏమైనా ఇస్తున్నారా?

రామలక్ష్మయ్య: ప్రతీ వేసవిలో సమ్మర్ సమురాయ్ పేరిట ప్రత్యేక క్రీడా శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. 15కు పైగా ఆటలకు సంబంధించి ఎంపిక చేసిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ నిప్పిస్తున్నాం.

న్యూ: టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల ప్రగతి ఎలా ఉంది?

రామలక్ష్మయ్య: హైదరాబాదు శివార్లలోని షేక్‌పేట వద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నాం. రానున్న ఆరు మాసాల్లో అది పూర్తవుతుంది. ఇండోర్ గేమ్స్‌కు ఇందులో శిక్షణ ఇస్తాం.

న్యూ: క్రీడా అకాడమీల ఏర్పాటు ఎంత వరకు వచ్చింది?

రామలక్ష్మయ్య: బాలురు, బాలికలకు వేర్వేరుగా క్రీడా అకాడమీలను ఏర్పాటు చేస్తున్నాం. బాలురకు చిలుకూరు సమీపంలో, బాలికలకు షాద్‌నగర్ సమీపంలో అకాడమీలను ఏర్పాటు చేస్తున్నాం.

న్యూ: విద్యార్థుల్లో ఆత్మసైర్థ్యాన్ని నింపేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

రామలక్ష్మయ్య: పిల్లల్లో ధైర్యం, ఆత్మస్థైర్యాన్ని కల్గించేందుకు మా సంస్థ కార్యదర్శి సాహసోపేతమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికీ తమ విద్యార్థులు ప్రపంచంలోని ఎత్తైన ఏడు పర్వతాల్లో మొదటి మూడింటిని అధిరోహించారు. మిగతా నాలుగు పర్వతాలను అధిరోహించేందుకు రానున్న కాలంలో చర్యలు తీసుకుంటున్నాం.

న్యూ: అంతర్జాతీయ పోటీల్లో మీ విద్యార్థులు పాల్గొన్న వివరాలు?

రామలక్ష్మయ్య: భోపాల్ నగరంలో బుధవారం ప్రారంభమైన అంతర్జాతీయ పడవ పందాలలో ముగ్గురు విద్యార్థులు పాల్గొంటున్నారు. నలుగురు విద్యార్థులు గోవాలోని నేవీ పాఠశాలకు ఎంపికయ్యారు.

ఎలక్ట్రానిక్ డిటొనేటర్లు పట్టివేత





తిరుమలగిరి పోలీసుస్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ సునీతామోహన్ ● చోరీకి ఉపయోగించిన కారు

తిరుమలగిరి, న్యూస్‌టుడే: ఎలక్ట్రానిక్ డిటొనేటర్ల చోరీకి పాల్పడిన వారిని అరెస్టు చేసి 16,500 డిటొనేటర్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం తిరుమలగిరి పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర్యాపేట డీఎస్పీ సునీతామోహన్ నిందితుల వివరాలను వెల్లడించారు. అప్పులు తీర్చడం కోసం మహబూబాద్‌కు చెందిన మహ్మమద్ యాకూబ్‌పాష, అతని బంధువులైన మహ్మద్ గఫార్, మహ్మమద్ అన్వర్‌లు కలిసి ఈనెల 9న అర్ధరాత్రి తిరుమలగిరి మండలం నందాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఈదులపర్రెతండా సమీపంలోన్న శ్రీ వెంకటేశ్వర ఎంటర్ ప్రైజెస్ (ఎక్స్‌ప్లోజివ్స్) గోదాం వద్దకు డిటొనేటర్ల దొంగతనానికి వచ్చారు. గోదాంకు కాపలా ఉన్న బైరం వెంకన్నను బెదిరించి గడ్డపారతో తాళం ధ్వంసం చేసి 11 డిటొనేటర్ల బాక్సులు (16,500 డిటొనేటర్లు) కారులో తీసుకుని పారిపోయారు. తిరుమలగిరి మండలం తొండ శివారులో రైస్‌మిల్లు వెనకాల చెట్లల్లో కారును వదిలివెళ్లారు. డిటొనేటర్ల దొంగతనంపై పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బుధవారం కారును తీసుకెళ్లేందుకు మహ్మద్ యాకూబ్‌పాష, మహ్మద్ గఫార్ వచ్చారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసు స్టేషన్‌కు తరలించి పూర్తి స్థాయిలో విచారించగా డిటొనేటర్లను చోరీ చేసిన విషయాన్ని అంగీకరించారు. వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న మహ్మద్ అన్వర్‌ను త్వరలో పట్టుకుంటామని చెప్పారు. గతంలో వీరిపై మహబూబాద్, బయ్యారం, నెల్లికుదురు, కురవి పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందుతులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన హెడ్‌కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుల్ రషీద్, హోంగార్డు వెంకన్నలకు రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో తుంగతుర్తి సీఐ డి.లక్ష్మణ్, ఎస్సై కె.మహేష్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ

భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతోనే రోగి మృతి చెందారని ఆరోపిస్తూ మృతురాలి సంబంధీకులు బుధవారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఆందోళనకు దిగారు. బీబీనగర్ మండలం మాదారం తండాకు చెందిన బానోతు రంగమ్మ(75) కడుపులో మంటతో బాధపడుతుండగా సాయంత్రం 7.30 గంటలకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు వృద్ధురాలి కుమారుడు శంకర్ తెలిపారు. వైద్యులు నిర్లక్ష్యంతో చికిత్స అందించని కారణంగా తన తల్లి మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు

వైద్యుని వివరణ: రంగమ్మను ఆసుపత్రికి తీసుకురాగానే విధుల్లో ఉన్న వైద్యురాలు అనురాధ చేర్చుకుని చికిత్స అందించారని, ఆమె మృతి చెందిన సమయంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కరుణాకర్ తెలిపారు. ఆమె గుండె పోటుతో మృతి చెందారని, ఇందులో తమ నిర్లక్ష్యమేమి లేదని ఆయన స్పష్టం చేశారు. రోగిని హైదరాబాద్‌కు తరలించాలని సిఫారసు కూడా చేసినట్లు వెల్లడించారు.



మృతిచెందిన రంగమ్మ

భార్యపై హత్యాయత్నం చేసిన భర్తకు పదేళ్ల జైలు

నల్గొండ లీగల్, న్యూస్‌టుడే: మంచి బుద్ధులు చెప్పిన భార్యపై హత్యాయత్నం చేసిన భర్తకు పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ మహిళలపై అత్యాచార నిరోధక కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తి సీపీ విందేశ్వరీ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం కేసు వివరాలిలా ఉన్నాయి. . నేరడుచర్ల మండల కేంద్రానికి చెందిన గుంజ రాముకు అదే గ్రామానికి చెందిన మహేశ్వరికి 2010లో వివాహం జరిగింది. రాము తాగుడుకు బానిపై తన భార్యను శారీరకంగా వేధించేవాడు. 2016 ఫిబ్రవరి 3న రాత్రి ఇంటి పక్కన ఉండే మహిళపై అత్యాచారానికి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయాడు. మరునాడు ఉదయం భార్య మహేశ్వరికి విషయం తెలిసి భర్తను నిలదీయడంతో నన్నే అడుగుతావా అంటూ ఆమెపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇరుగుపొరుగు వారు అడ్డుకోవడంతో అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం మహేశ్వరి ఫిర్యాదుతో అప్పటి ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు ముగించి రాముపై అభియోగపత్రాన్ని కోర్టుకు సమర్పించారు. న్యాయస్థాన విచారణలో నేరనిర్ధరణ కావడంతో రాముకు పదేళ్ల జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కట్లా అనంతరెడ్డి వాదించగా జిల్లా కోర్టు పోలీసు పర్యవేక్షణాధికారి భీంరెడ్డి ప్రాసిక్యూషన్‌కు సహకరించారు.



నేటి తరం మహిళలు అన్ని రంగాల్లోనూ దూసుకెళ్తున్నారు. గత దశాబ్దకాలంలో చెప్పుకోదగిన మార్పులు చోటుచేసుకున్నాయి. తొలి మహిళ రాష్ట్రపతిగా ప్రతిభాపాటిల్, లోక్‌సభ మొదటి మహిళా స్పీకర్‌గా మీరాకుమార్, అంతరిక్షంలోకి వెళ్లిన సునీతా విలియమ్స్ ఖ్యాతి గడించారు. అంతకు ముందు తొలి మహిళ గవర్నర్‌గా సరోజినీనాయుడు, మొదటి ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ, ఐపీఎస్ అధికారిణి కిరణ్‌బేదీ ఆదర్శంగా నిలిచారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ. . తాము అద్భుతాలు సృష్టిస్తామని.. తమ లక్ష్యాన్ని పూర్తిచేసిన తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తామని నేటితరం యువతులు పేర్కొంటున్నారు. ఆధునిక యుగంలోని యువతులు కల్యాణానికి ప్రాధాన్యమిస్తున్నారా.. కొలువు వైపు మొగ్గు చూపుతున్నారా.. అన్న అంశాలపై 'న్యూస్‌టుడే' కథనం.


కొలువా.. మనువా..?

● ఉద్యోగాలకే ప్రాధాన్యమిస్తున్న యువతులు ● తల్లిదండ్రులను ఒప్పిస్తామని ధీమా ● జీవితంలో స్థిరపడ్డాకే పెళ్లంటున్న వైనం


సర్వే వివరాలివీ...

తల్లిదండ్రులను ఒప్పించి ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగాలు సాధిస్తారా... లేదా వారు చెప్పినట్లు చదువుతుండగానే పెళ్లి చేసుకుంటారా.. అనే అంశంపై నల్గొండ జిల్లా కేంద్రంలోని వంద మంది విద్యార్థినులతో 'న్యూస్‌టుడే' సర్వే నిర్వహించింది.


1) చదువు మధ్యలో తల్లిదండ్రులు చెప్పిన వ్యక్తిని పెళ్లి చేసుకుంటారా..?
ఎ) చేసుకుంటాం
బి) చేసుకోం
సి) తేల్చుకోలేం



2) ఉద్యోగానికి ప్రాధాన్యమిస్తారా..? పెళ్లికా..?
ఎ) ఉద్యోగానికి
బి) తల్లిదండ్రులు
సి) చెప్పినట్లు వింటాం



3) పెళ్లి తర్వాత చదువు కొనసాగించేలా అత్తింటి వారిని ఒప్పిస్తారా..?
ఎ) ఒప్పిస్తాం
బి) ఒప్పించలేం
సి) సర్దుకుపోతాం



నల్గొండ టౌన్, న్యూస్‌టుడే

ఆడబిడ్డకు పెళ్లి చేయటమే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తుంటారు తల్లిదండ్రులు. ఎంత తొందరగా పెళ్లి చేసి అత్తారింటికి పంపేస్తే.. తమ బాధ్యత అంత తొందరగా తీరిపోతుందనుకుంటారు. ఈ క్రమంలోనే ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తయిన వెంటనే అమ్మాయిలకు పెళ్లిళ్లు చేసేస్తున్నారు. ఫలితంగా తాము ఉన్నత విద్యనభ్యసించి మంచి ఉద్యోగాలు చేయాలన్న యువతుల ఆశలు ఆవిరవుతున్నాయి. అటు తల్లిదండ్రుల మాటకు ఎదురు చెప్పకుండా... ఇటు తమ లక్ష్యాన్ని వదులుకోలేక మదనపడుతుంటారు. ఇవన్నీ పదేళ్ల కిందట మాట. నేటి తరం అమ్మాయిలు మాత్రం భవిష్యత్తుకే ప్రాధాన్యమిస్తున్నారు. మంచి కొలువుంటే.. మనువుదానంతట అదే అవుతుందని అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయాన్ని తల్లిదండ్రులతోనూ పంచుకుని వారి మద్దతుతో లక్ష్యసాధన దిశగా అడుగేస్తూ విజయం సాధిస్తున్నారు.

భర్త ప్రోత్సాహంతో చదువు

చామంతి, ఎంఎస్సీ విద్యార్థిని, నల్గొండ



నాకు వివాహమై ఏడు ఏళ్లైంది. డిగ్రీ చదువుతునే రోజుల్లో మా తల్లిదండ్రులు నాకు పెళ్లి చేశారు. అప్పటి నుంచి నా భర్త సహకారంతో చదువుకుంటున్నాను. ఈ సంవత్సరమే ఎంఎస్సీ పూర్తిచేశాను. బాగా చదువుకుని మంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే నా ధ్యేయం. అర్థం చేసుకునే భర్త దొరికితే పెళ్లయిన తర్వాత కూడా లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

చదువుకు ఆటంకం..

రాణి, డిగ్రీ విద్యార్థిని



చదువుతున్న సమయంలో పెళ్లి చేసుకోవడం ద్వారా విద్యకు ఆటంకం ఏర్పడే ప్రమాదముంది. పెళ్లి తర్వాత స్వేచ్ఛగా చదువుకోలేం. ఆసక్తి కూడా తగ్గే అవకాశం ఉంది. చదువంతా అయిపోయిన తర్వాత మంచి ఉద్యోగం సాధించి పెళ్లిచేసుకోవడమే ఉత్తమం.

జీవితంలో స్థిరపడ్డాక పెళ్లి చేసుకోవడం ఉత్తమం



శిల్ప, అధ్యాపకురాలు, ప్రభుత్వ బాలికల కళాశాల

నేటి యవతులు జీవితంలో స్థిరపడ్డాకే పెళ్లి చేసుకోవడం ఉత్తమం. చదువు మధ్యలో పెళ్లిచేసుకోవడం వల్ల చదువు కొనసాగించే అవకాశం తక్కువగా ఉంటది. మహిళలకు నేడు అన్ని రంగాల్లో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. తల్లిదండ్రులు సైతం తమ కుమార్తెలను పెళ్లి విషయంలో ఒత్తిడి చేయకుండా స్వేచ్ఛను ఇచ్చి వారి విద్య, ఉద్యోగాభివృద్ధికి తోడ్పడాలి.

తల్లిదండ్రులూ...మీకో మాట..

■ తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చదివించేందుకు మొదటి ప్రాధాన్యమివ్వాలి. ఉన్నతంగా ఉన్న మహిళలను స్ఫూర్తిగా తీసుకుని మన పిల్లలనీ వారిలా తయారు చేయాలన్న తపనతో చదివించాలి.

■ పిల్లలే మన భవిష్యత్తు. పిల్లలకు చదువే భవిష్యత్తు. వారు ఉన్నతోద్యోగాలు సాధిస్తే ఆ గొప్పదనం మనదే. నలుగురిలోనూ తల ఎత్తుకొని తిరిగేందుకు అవకాశం ఉంటుంది.

■ చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగ వేటలో ఉండే పిల్లలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది. దీన్ని ప్రతి ఒక్క తల్లి, తండ్రి విధిగా అమలుచేయాలి.

■ పిల్లలను కళాశాలలకు పంపడంతోనే మన బాధ్యత తీరిపోదు. అమ్మాయిలు సక్రమంగా వెళ్తున్నారా.. వారి నడవడికలో తేడాలేమైనా ఉన్నాయనే అంశాలపై తప్పనిసరిగా పర్యవేక్షణ ఉండాలి.



విద్యార్థినులూ... మీకోసం..

❖ కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో... మనం ఎంతవరకు చదవగలం. తల్లిదండ్రులు ఎంత ఖర్చుచేయగలరు. ఎలా చదివితే లక్ష్యాన్ని చేరుకోగలమనే విషయాలపై స్పష్టత ఉండాలి.

❖ తాము చదవాలనుకునే కోర్సుపై లోతుగా అధ్యయనం చేయాలి. ప్రస్తుతం కోర్సుకు ఎంత డిమాండ్ ఉంది. గతంలో ఈ విద్యనభ్యసించిన వారిలో ఎంతమంది ఉద్యోగాలు చేస్తున్నారు.. ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగం సాధించాలంటే ఎంత ఉత్తీర్ణత పొందాలనే అంశాలపై ఒకటికి రెండుసార్లు మనల్ని మనమే ప్రశ్నించుకోవాలి.

❖ చదువు పూర్తిచేయడం వల్ల భవిష్యత్తులో ఒనగూరే ప్రయోజనాలు.. కోర్సు పూర్తయిన తర్వాత ఉద్యోగం సాధించేలా, కొలువులో చేరిన తర్వాత వచ్చే జీతభత్యాలు తదితర విషయాలను తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించి వారిలో నమ్మకం పెంచాలి.

❖ దీనికితోడు తమ అభిప్రాయాలను గురువులతో పంచుకోవాలి. వారిచ్చే సలహాలు, సూచనలు పాటించాలి. మనం ఎంచుకున్న విధానం తప్పని తేలితే మార్చుకునేందుకు వెనకాడవద్దు.

❖ తల్లిదండ్రుల అంగీకారంతో ఉన్నత విద్య అభ్యసించే సమయంలో... ఎలాంటి వ్యసనాల బారిన పడవద్దు. అలా చేయడం ద్వారా తల్లిదండ్రుల నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

★ శిక్షణ కలెక్టర్ ఉదయ్‌కుమార్

చీదెళ్ల(పెన్‌పహాడ్), న్యూస్‌టుడే: గ్రామాల్లోని భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ కలెక్టర్ ఉదయ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చీదెళ్లలో రెవెన్యూ గ్రామసభను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ గ్రామ లెక్కల దస్త్రాలను పరిశీలించి సవరణలు చేయాలని సూచించారు. సాదాబైనామాల్లో తిరస్కరించబడిన దస్త్రాలను పున:పరిశీలించారు. ఆన్‌లైన్ 1బీ పహాణీ ప్రకారం రైతుల పట్టాదారు పాసుపుస్తకాలను పరిశీలించారు. సాదాబైనామాల్లో సక్రమంగా ఉన్న దరఖాస్తులకు 13బీ ధ్రువపత్రాలను ప్రజలకు అందజేయాలన్నారు. చనిపోయిన వారిని గుర్తించి వారి భూములను వారసుల పేరున ఫౌతి చేయాలన్నారు. వీఆర్వోలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 3 గంటల



చీదెళ్ల గ్రామసభలో మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ ఉదయ్‌కుమార్

వరకు గ్రామపంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉండి భూసంబంధమైన దరఖాస్తులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో విద్య, వైద్య, మిషన్ భగీరథ పథకాల అమలుపై సిబ్బందితో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి పెన్‌పహాడ్, గాజులమొల్కాపురం, ఎన్.అన్నారం గ్రామాల్లో పర్యటించి రెవెన్యూ గ్రామసభలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దారు యాదాబాయి, ఆర్ఐ రంజిత్‌రెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, బాదె దర్మయ్య, వెన్న గోపిరెడ్డి, వీఆర్వోలు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని శిక్షణ కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చీదెళ్లలో ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి విద్యా సామర్థ్యాలను పరిశీలించి తగిన సూచనలందించారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉత్తమ ఫలితాలతో రాణించాలన్నారు. ఉపాధ్యాయులు నూతన మెలకువలను పాటించి విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్‌కుమార్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు నాగార్జున, మేకల రాజశేఖర్, గోదేశి దయాకర్, వెన్న సీతారాంరెడ్డి, బాదె దర్మయ్య, వెన్న గోపిరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి: కలెక్టర్

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: విదేశాల్లో ఉండే భారతీయులు మన దేశంలో ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కె.సురేంద్రమోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు నమోదు కోసం నమూనా-6 ఫారం ద్వారా తమ స్వస్థలం నియోజకవర్గ ప్రాంతం నుంచి అంతర్జాలం ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు నమోదు నియమావళి ప్రకారం జనవరి 1 2017 వరకు 18 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఫారం-6 నిబంధనలకు మేరకు అంతర్జాలం, పోస్ట్ ద్వారానైనా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. పోస్ట్ ద్వారా వచ్చిన దరఖాస్తును సెల్ఫ్ అటెస్టెడ్ డాక్యుమెంట్లను, బీఎల్‌వోలు పాస్‌ఫోర్ట్‌లో సూచించిన చిరునామాకు స్వయంగా వెళ్లి పరిశీలించి డిక్లరేషన్ ఫారాన్ని దేశపు భారతీయ రాయబార కార్యాలయానికి ధ్రువీకరణ కోసం పంపించడం జరుగుతుందని తెలిపారు.

జాతీయ స్థాయి చెస్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: ఓ ప్రైవేట్ ఛానల్‌కు చెందిన వారు జాతీయస్థాయి రేటింగ్ చెస్ ఛాంపియన్ పోటీలను ఖమ్మం జిల్లాలో ఈనెల 15న నిర్వహించగా కోదాడకు చెందిన ఉత్తమ్ నరేష్ అండర్-15 విభాగంలో ప్రథమ స్థానం సాధించినట్లు తేజ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.అప్పారావు బుధవారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని కోచ్ నర్సింహారావు, ఎ.ఒ. పార్థసారథి, ఇన్‌ఛార్జి వి.రామమూర్తి, పీఈటీ రాంబాబులు అభినందించారు.



ఉత్తమ్‌నరేష్‌ను అభినందిస్తున్న పాఠశాల యజమాన్యం

హుజూర్‌నగర్

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: బంగారు తెలంగాణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని తెరాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాసోజు శంకరమ్మ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో జరిగిన తెరాస విద్యార్థి విభాగం సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో విద్యార్థులు పోషించిన పాత్ర కీలకమైందని తెలిపారు. విద్యార్థి విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జనిగ సందీప్‌కు నియామకపత్రం అందించారు. కొండ సాయిచరణ్, నరేష్, అశోక్, నవీన్, సంజీవరెడ్డి, గోపి, నాగరాజు, భరత్, నాగార్జున, భార్గవాచారి పాల్గొన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె ప్రారంభం

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధన కోసం గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం నుంచి సమ్మె ప్రారంభించారు. కమలేష్‌చంద్ర పే కమిషన్ నివేదిక ఇచ్చి ఏడాదైనా ఆ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం అమలుచేయక పోవడంతో సమ్మెకు దిగారు. కె.పాపారావు, వి.రాంబాబు, బి.నరేందర్, సీహెచ్.జ్యోతి, ఎన్.తిరుపతయ్య, ఎన్.శ్రీనివాస్, ఎన్.సురేష్, జి.ఆంజనేయులు పాల్గొన్నారు.

రెయిన్ సిమెంట్ పరిశ్రమ వార్షికోత్సవం

రామాపురం (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: గ్రామంలో రెయిన్ సిమెంట్ పరిశ్రమ 31వ వార్షికోత్సవాన్ని ప్రియా నగర్ కాలనీలో మంగళవారం రాత్రి ఘనంగా జరుపుకొన్నారు.



విద్యార్థుల నృత్య ప్రదర్శన

ఈ సందర్భంగా ప్రియా ఎడ్యుకేషనల్ అకాడమి పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం పరిశ్రమలో 30 సంవత్సరాలు సర్వీసును పూర్తి చేసుకున్న ఉద్యోగులను సన్మానించారు. సీనియరు జీఎం బాలనాగయ్య, పరిశ్రమ ఉద్యోగులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం

వెల్లటూరు (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: వెల్లటూరు పునరావాస కేంద్రంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ, అంకమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా అర్చకుడు కొంకపాక వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో.. విఘ్నేశ్వర పూజ, చండీయాగం వంటి ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అన్నదానం చేశారు. సర్పంచి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి, న్యూస్‌టుడే: కోదండరాంపురంలో కనకదుర్గమ్మ, పోలేరమ్మ, ఆంకాలమ్మ దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠల మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి.



కోదండరాంపురంలో పూజలు చేస్తున్న పూజారులు

గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసనం, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం నిర్వహించారు. పూజారులు ఇరువంటి సత్యనారాయణశర్మ, వెంకటరమణశర్మ, కొంపెల్లి కృష్ణారావు, సర్పంచి తాటికొండ రవీందర్‌రెడ్డి, బొమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న 'మిషన్ భగీరథ'

- కలెక్టర్ పర్యటన అనంతరం పుంజుకున్న వేగం
- ఆధునిక పరిజ్ఞానంతో రోడ్డు కింది నుంచి పైపులు

డివిజన్‌లో మిషన్ భగీరథ పనులు వేగం పుంజుకున్నాయి. పనుల్లో జాప్యంపై ఇటీవల మంత్రి సమీక్షలో ఆగ్రహం వ్యక్తంచేయడంతో ఉరుకులు పరుగులు మొదలయ్యాయి. ఇప్పటివరకు పొలాలల్లో వేసిన పైపు లైను పనులు ఇప్పుడు గ్రామాలలో వేస్తున్నారు. ఆధునిక పరిజ్ఞానంతో రోడ్డు క్రాసింగ్‌ల వద్ద రోడ్డు కింది నుంచి పైపులు వేస్తున్నారు. దాంతో చాలా వరకు పనులు త్వరగా పూర్తవుతున్నాయి.

గరిడేపల్లి, న్యూస్‌టుడే:



రోడ్డు తవ్వకుండా సొరంగ మార్గం ద్వారా పైపు వేస్తున్న దృశ్యం



ముమ్మరంగా సాగుతున్న ఓహెచ్‌బీఆర్ పనులు

అవంతీపురం నుంచి హిమాంపేట వరకు వేసే ప్రధాన లైను పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వేసవిలో వేయాల్సిన పైపులైను పనులకు ఆటంకం కల్గింది. రైతులు తమ పొలాల మధ్య నుంచి వేయవద్దని చెప్పడంతో పాటు కోర్టుకు వెళ్లడంతో పనుల్లో జాప్యం జరిగింది. దీనికి తోడు ఇక్కడ సమస్య తొలగిపోక పోవడంతో మిగతా గ్రామాల్లో సైతం అడ్డుకుంటారనే ఉద్దేశంతో సమస్యను పరిష్కరించే వరకు ఆగారు. అనంతరం పనులు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం ఎక్కడా ఆటంకాలు లేకుండా సజావుగా సాగుతున్నాయి. గ్రామాల నుంచి కాకుండా ఊరికి పక్కగా పొలాల మధ్యగా లైను వేస్తున్నారు. ముందస్తుగా ప్రణాళిక రచించుకున్న అధికారులు అదే ప్రకారం గుత్తేదారులతో పనులు చేయిస్తున్నారు. ప్రధానంగా వేసవిలో జాలు, నీరు ఊట వచ్చే ప్రాంతాలలో పనులు చేయించారు. వర్షాలుపడి పనులకు ఆటంకం కలిగే ప్రాంతాలలో జులై చివరి నాటికి పనులు పూర్తిచేశారు. అక్కడక్కడ మిగిలిన వాటిని సైతం ఇపుడు పూర్తి చేస్తున్నారు.

ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ జలాశయాలు

ప్రతి మండలంలో కనీసం రెండు మూడు ఓహెచ్‌బీఆర్‌లు నిర్మిస్తున్నారు. అవి దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. వీటిని పూర్తి చేస్తే మెయిన్ లైను నుంచి ఈ ట్యాంకులకు నీటిని పంపింగ్ చేసి ఇక్కడ నుంచి నేరుగా గ్రామాలలోని ట్యాంకులకు సరఫరా చేస్తారు. అందుకే వీటిని ఎత్తైన ప్రదేశంలో నిర్మిస్తున్నారు. డివిజన్‌లో దాదాపు 27 ట్యాంకులు నిర్మాణంలో ఉన్నాయి. వీటిని సైతం త్వరగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో వేగం పెంచారు. నాణ్యతతో పాటు పనుల వేగం పెరగాలని కిందిస్థాయి అధికారులు గుత్తేదారుల వెంటపడుతున్నారు.

కొత్త పరిజ్ఞానం

రోడ్లు, రైల్వే క్రాసింగ్‌ల వద్ద పైపులు వేయాలంటే రోడ్డు తవ్వకుండా పైపులు వేసే పరిజ్ఞానం తీసుకొచ్చారు. రోడ్డుకు సమీపంలో (15 అడుగుల దూరంలో) పెద్ద గుంత తవ్వి హైడ్రాలిక్ యంత్రంతో ముందుగా రోడ్డు కింది నుంచి ఇనుప పైపు నెమ్మదిగా డ్రిల్లింగ్ చేస్తూ వెళ్తుంది. దానిలో నుంచి తాగునీటి పైపును వేస్తారు. రోడ్డుకు ఎలాంటి నష్టం లేకుండా పైపులు వేస్తున్నారు. వాస్తవానికి పైపులు వేసే వరకు రోడ్డు కింది నుంచి పైపు లైను ఎలా వెళ్లిందనే విషయం తెలియకుండా ఉంటుంది. అందుకే రోడ్డు క్రాసింగ్‌ల వద్ద పైపులు వేసే పనులు త్వరగా పూర్తవుతున్నాయి. పాతపద్ధతిలో వెళ్తే ముందుగా డైవర్షన్ రోడ్డు వేయాలి. పాత రోడ్డు తవ్వి పైపులు వేసి పూడ్చాలి. తర్వాత తారువేయాలి. ఇలా చేయటం వల్ల జాప్యం జరగటంతో పాటు ఖర్చు ఎక్కువవుతుంది. కొత్త పరిజ్ఞానంతో సమయం ఆదాతో పాటు ఖర్చు తగ్గుతుంది.

పరిహారంపై తొలగని సందిగ్ధం

ఇటీవల ప్రభుత్వం మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలని ఆదేశించింది. అందుకే నాట్లు వేసిన రైతులకు పైపులైను ద్వారా జరుగుతున్న నష్టాన్ని ప్రస్తుత పంటకు చెల్లించడానికి ముందుకు వచ్చింది. ఇది కేవలం ప్రస్తుతం వేసిన పంటకు పరిహారం చెల్లిస్తారు. అంటే ఎంత పరిహారం ఎలా లెక్కించాలో వ్యవసాయ శాఖ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదని మిషన్ భగీరథ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారానికి రైతులు ఒప్పుకోకపోతే పనులు జాప్యం జరిగే అవకాశం ఉందని.. ఎట్టి పరిస్థితుల్లో ఎక్కడా పనులు ఆగడానికి వీలు లేదని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. దీంతో పాటు గ్రామాల పరిధిలో పైపు లైన్లు వేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రహరీలు, చెట్లు ఉన్నా తొలగించి వెంటనే పైపులు వేస్తున్నారు. పనులు డిసెంబర్ వరకు పూర్తి చేసి ట్రయల్ వేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. నాలుగైదు రోజులుగా నిత్యం ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేపట్టారు.

పరిశీలన

జాన్‌పహాడ్‌దర్గా (పాలకవీడు గ్రామీణం), న్యూస్‌టుడే: జాన్‌పహాడ్ దర్గా వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కలెక్టర్ సురేంద్రమోహన్ ఆదేశాల మేరకు ప్రత్యేకాధికారి కె.సంజీవరావు నేతృత్వంలో అధికారుల బృందం దర్గాను సందర్శించింది. దర్గా వద్ద మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెడుతున్నట్లు ఆయన చెప్పారు. వసతిగృహాలు, దర్గా ఆవరణలో మంచినీటి నల్లాల ఏర్పాటు, దర్గాలో సీసీ కెమెరాలు అమర్చడం, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గదుల నిర్మాణం వంటి సమస్యలపై ప్రధానంగా దృష్టిపెడుతున్నట్లు తెలిపారు. డీఈ అశోక్‌కుమార్, ఏఈ ఉదయకిరణ్, ఆర్ఐ అప్పారావు, వీఆర్వో వెంకటరమణ, గ్రామకార్యదర్శి ఒరియా, పిడమర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పూర్తి చేయాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: పట్టణంలో యేటా రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లను బుధవారం నగర పంచాయతీ అధ్యక్షుడు జక్కుల వెంకయ్య, ఉపాధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్, కమిషనర్ గోపయ్య పరిశీలించారు.



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న జక్కుల వెంకయ్య, గోపయ్య

పారిశుద్ధ్యం, వీధిదీపాలు, తాగునీరు తదితర ఏర్పాట్లు ఎలా చేయాలో అధికారులతో చర్చించారు. ఈనెల 20, 21 తేదీలలో జాతర జరుగుతున్నందున అధికారులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. నగర పంచాయతీ అధికారులు ప్రవీణ్, నగేష్, వెంకటేశ్వర్లు, వేముల నర్సయ్య పాల్గొన్నారు.

మట్టపల్లిలో ముగిసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

మట్టపల్లి(మఠంపల్లి), న్యూస్‌టుడే: మట్టపల్లి క్షేత్రంలో రెండు రోజులుగా నిర్వహిస్తోన్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ముగిశాయి. ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సహస్రనామార్చనలు చేశాక పల్లకి సేవ జరిపారు. సాయంత్రం కల్యాణ మంటపం వద్ద పెదవీడుకు చెందిన యాదవుల ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. విష్వక్సేనారాధన, కంకణ ధారణలు పూర్తయ్యాక ఉట్టి కొట్టేందుకు పలువురు యువకులు ఉత్సాహాన్ని చూపారు. ఆలయ ఛైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, యాదవ సంఘాల నాయకులు, అర్చకులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు: మేళ్లచెరువులో బుధవారం రాత్రి కృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకొన్నారు. రాధాకృష్ణ, భూనీలా, వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ఊరేగించారు. అనంతరం గాంధీ పార్కు వద్ద యాదవ సోదరులు ఉట్టి కొట్టే పండుగను ఉల్లాసంగా చేసుకున్నారు.



మట్టపల్లిలో ఉట్టి కొడుతున్న యువకుడు

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

హుజూర్‌నగర్ గ్రామీణం: టమాటా: 50, దోసకాయ: 30, దొండకాయ: 30, బెండకాయ: 40, కాకరకాయ: 40, గోకరకాయ: 40, బీరకాయ: 40, వంకాయ: 30, ఆలుగడ్డ: 30, చామగడ్డ: 40, క్యాబేజి: 30, కీరా: 40, క్యారెట్: 80.

నేరేడుచర్ల: ఆలుగడ్డ 20, పచ్చిమిర్చి 40, వంకాయ 30, బెండకాయ 30, దోసకాయ 16, టమాటా 40, చామగడ్డ 40, గోకరకాయ 30, బీరకాయ 40, కాకరకాయ 30, క్యాబేజీ 30.

సినిమాలు

హుజూర్‌నగర్: **శ్రీనివాస:** జయ జానకి నాయక, **సాయిబాబా:** నేనే రాజు నేనే మంత్రి, **నేరేడుచర్ల: వెంకట్రామ:** జయ జానకి నాయక

హుజూర్‌నగర్

ఆక్రమణలకు పాల్పడితే చర్యలు

గుండ్లపహాడ్(పాలకవీడు గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు, రహదారుల ఆక్రమణలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పద్మావతి హెచ్చరించారు. బుధవారం గుండ్లపహాడ్ నుంచి రామాపురం వరకు గల దారి ఆక్రమణలను పలుచోట్ల తొలగించారు. ఈవిషయమై హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఆక్రమణలు కొనసాగుతూనే ఉండడంతో రెవెన్యూ అధికారులు చర్యలకు ఉపక్రమించారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: తెరాస అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా మున్సిపల్ కార్మికులకు వేతనాల పెంపు, పర్మినెంట్ చేసే విషయాల్లో చేసిందేమీ లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో మాట్లాడారు. హైదరాబాద్‌లో కార్మికులకు ఇచ్చే వేతనాల మాదిరిగానే రాష్ట్రం మొత్తం ఇవ్వాలని లేదా జీవో నంబర్ 14 అమలుచేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 29, 30 తేదీల్లో జరిగే మున్సిపల్ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు నగర పంచాయతీ కమిషనర్ గోపయ్యకు వినతిపత్రం అందజేశారు. సైదులు, రాంబాబు, రమణ, గురవమ్మ, కుమారి, ముత్తమ్మ, యల్లమ్మ, రామకృష్ణ, సుగుణ, అనసూర్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ అనుభవం అవసరం

గడ్డిపల్లి(గరిడేపల్లి), న్యూస్‌టుడే: అగ్రికల్చరల్ బీఎస్సీ చదివే విద్యార్థులకు వృత్తి నైపుణ్యంలో గ్రామీణ అనుభవం ఎంతో అవసరమని కేవీకే కార్యదర్శి గంటా గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం సికింద్రాబాద్ లయోలా కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. వృత్తి నైపుణ్యం పెంచుకుంటే వ్యవసాయాభివృద్ధిని సాధించవచ్చున్నారు. మూడు నెలల పాటు రైతులతో కలిసి ప్రయోగాత్మకంగా వ్యవసాయానుభవాన్ని పొందాలని సూచించారు. నీటి యాజమాన్యం, నూతన సాంకేతిక పరిజ్ఞానం, సస్యరక్షణ, జీవన ఎరువుల ప్రాధాన్యం తదితర వాటిలో రైతుల అనుభవాలను గుర్తించాలని కోరారు. శాస్త్రవేత్తలు నర్సింహారెడ్డి, నర్మద, సుగంధి, విద్యార్థినులు స్రవంతి, పావని, స్నేహ, అనూష పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపన్యాసకుడు చంద్రయ్య సూచించారు. బుధవారం నేరేడుచర్ల అంజలి స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. నిత్య సాధన వల్ల గణితం సులువుగా అర్థమవుతుందని చెప్పారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా కార్యదర్శి రత్నకుమార్, పెంచికల్‌దిన్న సర్పంచి సుంకరి క్రాంతికుమార్, జేవీవీ సభ్యుడు కె.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ ఎ.సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గరిడేపల్లి, న్యూస్‌టుడే: సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ పది, ఇంటర్‌లలో ప్రవేశాలకు గురువారం నుంచి సెప్టెంబర్ 4 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమన్వయకర్త ఎం.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గరిడేపల్లి: సూర్యాపేటలో ఆదివారం టీమాస్ పేరుతో ప్రజాసంఘాల ఐక్యవేదిక మేధావులు, ప్రజాప్రతినిధులతో సభ ఏర్పాటుచేస్తున్నామని సీపీఎం మండల కార్యదర్శి షేక్.యాకుబ్ తెలిపారు. బుధవారం ఎంఎస్‌భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

అప్పన్నపేట: ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన యడవెల్లి బాలసైదులు, అమరవరపు అశోక్ మైక్‌ను బహూకరించారు. సర్పంచి రెడబోతు సత్యవతి, ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం తెరాస నాయకులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పచ్చిపాల ఉపేందర్, వెంకటేశ్వర్లు, రవికుమార్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య నియోజకవర్గ కన్వీనర్‌గా ఎస్‌కె సద్దాంను నియమిస్తూ ఆ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఎండీ.గఫార్‌ఖాన్ బుధవారం ఉత్తర్వులు అందజేశారు. రంగినేని ఉపేందర్, ఎస్‌కె. మస్తాన్, కె.గోవర్దన్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజాసమస్యలు విస్మరిస్తున్నారని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు ధనుంజయనాయుడు విమర్శించారు. బుధవారం నేరేడుచర్లలో విలేకరులతో మాట్లాడారు. చిలకరాజు శ్రీను, జి.శ్రీను, వెంకట్, సతీష్, జానిపాషా తదితరులు పాల్గొన్నారు.

మీరూ స్పందించండి..

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, సంబంధిత వివరాలు క్లుప్తంగా రాసి వాట్సాప్ ద్వారా మాకు పంపించండి.

వాట్సాప్ సెల్ నెంబర్లు:
హుజూర్‌నగర్: 96030 18889;
నేరేడుచర్ల: 80085 74435
మేళ్లచెరువు: 97018 21971
మఠంపల్లి: 80085 74420; గరిడేపల్లి: 80085 74395
హుజూర్‌నగర్ గ్రామీణం: 80085 66100

మురుగు బెడద తొలగించరా..?



హేమ్లాతండా, కప్పలకుంటతండాలో అన్ని వీధుల్లో మురుగు కంపు కొడుతోంది. అసలే వానాకాలం. ఇప్పుడు దోమల భయం పట్టుకుంది. ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. రోడ్లపై మురుగు నీటిని తొలగించాలి.

పంపిన వారు: శోభన్, కప్పలకుంటతండా

సమాధానం: వానాకాలం కావటం వల్ల వాననీరు రోడ్లపై కొన్నిచోట్ల నిలుస్తోంది. మురుగు కాల్వలు, సీసీ రోడ్ల ప్రతిపాదనలు తయారుచేసి త్వరలో నిర్మాణం చేపడతాం.

– సైదులు, పంచాయతీ కార్యదర్శి

సేకరణ: హేమ్లాతండా (మేళ్లచెరువు), న్యూస్‌టుడే

మురుగు కాలువలను శుభ్రం చేయించాలి



కందులవారిగూడెంలో మురుగు కాల్వలు శుభ్రం చేయటం లేదు. దీంతో కాల్వలోనే నల్లా ఉండి నీరు కలుషితం అయ్యే ప్రమాదముంది. పంచాయతీ సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలి.

పంపిన వారు: వెంకటేశ్వర్లు, కందులవారిగూడెం

సమాధానం: మురుగు కాల్వలు శుభ్రం చేయించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటాం. నల్లా వద్ద అపరిశుభ్రత లేకుండా చూస్తాం.

– అశోక్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి

సేకరణ: కందులవారిగూడెం(నేరేడుచర్ల), న్యూస్‌టుడే

మరమ్మతులకు నోచుకోని తారు రోడ్డు



నేరేడుచర్ల - దాసారం తారు రోడ్డు రామాపురం వద్ద దెబ్బతినడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు పడిన సమయంలో ఎగువ నుంచి నీరు వచ్చి రోడ్డుపై చేరుతుంది. అవసరమైతే అక్కడ కల్వర్టు నిర్మాణం చేపట్టాలి.

పంపిన వారు: వెంకన్న, రామాపురం

సమాధానం: తారు రోడ్డు కొన్నిచోట్ల దెబ్బతిన్న విషయం వాస్తవమే. ఈరోడ్డు పునరుద్ధరణకు రూ.30 లక్షలు అవసరమని నాలుగు నెలల క్రితమే ప్రతిపాదనలు పంపించాం. నిధులు రావాల్సి ఉంది. **– కృష్ణ, ఏఈ, పంచాయతీరాజ్ శాఖ**

సేకరణ: రామాపురం (నేరేడుచర్ల), న్యూస్‌టుడే

నియంత్రిక చుట్టూ కంపచెట్ల తొలగింపు

స్పందనకు వందనం



మఠంపల్లి, న్యూస్‌టుడే: మఠంపల్లి బైపాస్ రహదారి వద్ద ఉన్న నియంత్రిక చుట్టూ కంపచెట్లు పెరిగి ప్రమాదకరంగా ఉన్న విషయంపై 'మీరు స్పందించండి' శీర్షికలో ఇటీవల ఓ పాఠకుడు పంపిన సమస్య 'ఈనాడు'లో ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ ఏఈ కరుణకుమార్ సిబ్బందితో నియంత్రిక చుట్టూ అల్లుకున్న పిచ్చి మొక్కల తీగలు, కంపచెట్లను తొలగించి శుభ్రం చేయించారు. గతంలో అత్యవసర పరిస్థితులలో సరఫరా నిలిపి వేసేందుకు, ఫీజులు వేసేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. నియంత్రిక చుట్టూ శుభ్రం చేయడంతో ప్రస్తుతం ఇలాంటి అవస్థలు తొలగాయి.

టీకాలు విధిగా వేయించాలి

మఠంపల్లి, న్యూస్‌టుడే: మీజిల్స్, రుబెల్లా టీకాలను తొమ్మిది నెలల వయస్సు నుంచి 15ఏళ్ల లోపు పిల్లలకు విధిగా వేయించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి ఫిరోజ్ కోరారు. బుధవారం బక్కమంతులగూడెంలో టీకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, వైద్యసిబ్బంది నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. గురువారం నుంచి సెప్టెంబర్ 25 వరకు దశల వారీగా అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో టీకాల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 10 వేల మందికి టీకాలు వేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సిబ్బంది కృపానందం, బెల్లంకొండ శ్రీను, భాస్కర్, హెచ్ఎం మీరావలి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది

గరిడేపల్లి, న్యూస్‌టుడే: మీజిల్స్, రుబెల్లా టీకాలను పిల్లలకు తప్పకుండా వేయించాలని వైద్యాధికారి నాగేంద్రబాబు అన్నారు. బుధవారం గరిడేపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లల వరకు ఈ టీకాలు వేయించాలని సూచించారు. రామకృష్ణ, మంగిబాయి, శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, సరస్వతి విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: తట్టు, రుబెల్లా వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కోరుతూ బుధవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.



నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది తదితరులు

మండల వైద్యాధికారి జయ మాట్లాడుతూ నేరేడుచర్ల పీహెచ్‌సీ పరిధిలో 4 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రైవేటు పాఠశాలలు, 39 అంగన్వాడీ కేంద్రాలలో టీకాలు వేస్తారని చెప్పారు. సూపర్‌వైజర్ బి.జయమ్మ, హెచ్.ఏ జి.నర్సయ్య, ఏఎన్ఎంలు ఎం.రేణుక, జి.సునీత, ఆశా కార్యకర్తలు జి.తులసి, వి.గుర్వమ్మ, కె.విజయనిర్మల, మంజుల, రాజ్యం, పావని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వేపలసింగారం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తట్టు, రుబెల్లా నివారణ టీకాలను తప్పకుండా వేయించాలని ఆరోగ్య సిబ్బంది కోరారు. బుధవారం వేపలసింగారంలో ఆర్ఎస్ఎం పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు నక్షత్రం, ఆరోగ్య విస్తరణ అధికారి జానిపాషా, సూపర్‌వైజర్ ద్రైద వెంకటేశ్వర్లు, నిమ్మల వెంకటేశ్వర్లు, స్వరూపారాణి, ఆశా కార్యకర్తలు మరియమ్మ, జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసపురం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: శ్రీనివాసపురంలో తట్టు, రుబెల్లా నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. దేవరం రాంరెడ్డి, విజయ్‌కుమార్, శాస్త్రి, శ్రీను, జానిబేగం, పుష్పలత, ఏఎన్ఎం అలివేలు మంగ, సునీత, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

రేపు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

మట్టపల్లి(మఠంపల్లి), న్యూస్‌టుడే: లక్ష్మీనృసింహుని ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించనున్నట్లు ఛైర్మన్ మట్టపల్లిరావు, ఈవో పి.యాదగిరి బుధవారం తెలిపారు. అర్చకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్రతాలకు దాతల సహకారంతో పూజా సామగ్రి సమకూర్చనున్నట్లు చెప్పారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మఠంపల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పొద్దుపోయే వరకు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అభినందన

కరక్కాయలగూడెం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: కరక్కాయలగూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ముసిని రవికుమార్ అఖిల భారత స్థాయి రేటింగ్ చెస్ పోటీలలో ఛాంపియన్‌షిప్ సాధించారు. బుధవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అతడిని అభినందించారు. రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 15 వరకు ఖమ్మంలో జరిగిన అఖిల భారత స్థాయి రేటింగ్ చెస్ పోటీలలో ఛాంపియన్‌షిప్ పొందినట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు నలబోలు శ్రీనివాసరెడ్డి, సర్పంచి దొంగరి అరుణ, ఎస్ఎంసీ ఛైర్మన్ షేక్ రఫీ, లచ్చారావు పాల్గొన్నారు.



కరక్కాలయగూడెంలో రవికుమార్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్థులు

నేడు శివాలయ నిర్మాణానికి శంకుస్థాపన

వెంకటాపురం (వలిగొండ), న్యూస్‌టుడే: వెంకటాపురం పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనర సింహస్వామి ఆలయ పరిధిలో కొండపై గురువారం నూతన శివాలయ పునర్‌నిర్మాణానికి ఉదయం 9:30 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరువుతారన్నారు.

పచ్చని వనం.. ఆహ్లాదానికి నిలయం





ఆదర్శం

విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ పచ్చిక బయళ్లు..చల్లని గాలితో సేదతీర్చే భారీ వృక్షాలు..ఇది సూర్యాపేటలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో కనిపించే ఆహ్లాదకర వాతావరణం. సుమారు 500 చెట్లు ఈ ఆవరణలో ఉన్నాయి. కొత్తగా ఈ సారి మరో రెండువందల టేకు మొక్కలు నాటారు. మరికొన్ని మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నారు. కళాశాల భవనాల ఎదుట ఉన్న పచ్చదనాన్ని కాపాడేందుకు సిబ్బందికి ఒకటి చొప్పున కేటాయించి వారినే బాధ్యులను చేస్తున్నారు. భారీ వృక్షాల కారణంగా గతంలో ఆదాయం కూడా వచ్చిందని ప్రిన్సిపల్ డా.సీతమ్మ తెలిపారు.

చిత్రాలు: ఈనాడు, సూర్యాపేట


ఆవరణలోని చెట్లనీడలో సేదతీరుతున్న విద్యార్థులు


కిటికీలోంచి చూస్తే విద్యార్థులకు కనిపించే పచ్చదనం

సంప్రదాయబద్ధంగా తీజ్ పండుగ

నేటితో ముగియనున్న సంబురాలు

చందంపేట, న్యూస్‌టుడే: కాలం మారుతున్నా.. గిరిజనులు మాత్రం అనాదిగా వస్తున్న సంప్రదాయాలకే విలువనిస్తున్నారు. గిరిజనుల సాంప్రదాయ పండుగలు, జాతరలు, ఉత్సవాలు నిర్వహిస్తూ తమ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటున్నారు. అలాంటి ఉత్సవాల్లో మొలకల పండుగ ఒకటి. బతుకమ్మ పండుగ లాంటి మొలకల పండుగను తొమ్మిదిరోజులపాటు పెళ్లి కాని యువతులు భక్తి గేయాలతో పవిత్రంగా నిర్వహిస్తారు. ఏటా శ్రావణమాసంలో జరుపుకునే తీజ్ పండుగతో తండాల్లో సందడి నెలకొంటుంది. ఈ నేపథ్యంలో గురువారం దేవరశర్ల, గాగిళ్లాపురం గ్రామాల్లో మొలకల పండుగ సంబురాలు ముగియనున్నాయి. పంటలు అధిక దిగుబడి రావాలని, పెళ్లికాని యువతులకు బుద్ధిమంతుల భర్తతో వివాహం జరగాలని, తండాల్లో సీజనల్ వ్యాధులు సోకకుండా ఉండాలని గిరిజన మహిళలు పవిత్రంగా జరుపుకుంటారు. గురువారం నిర్వహించే చివరి తీజ్ సంబరాలకు పరిసర ప్రాంతాల నుంచి యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అంబభవాని యూత్ సభ్యులు కోరారు.

చిలకమర్రి స్టేజీ(పెద్దఅడిశర్లపల్లి), న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిలకమర్రి స్టేజీవద్ద బుధవారం గిరిజనుల సంప్రదాయ పండగ తీజ్‌ను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన యువతులు భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు పెంచిన నారును నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువతీ యువకులు, మహిళలు గిరిజన సంప్రదాయ నృత్యాలతో అలరించారు. వీరు తీజ్ మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా నాగార్జునసాగర్-హైదరాబాద్ రాష్ట్ర రహదారిపైనున్న ఈ స్టేజీవద్ద నిర్వహించిన ఉత్సవాలను ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో సర్పంచి చిర్ర భారతమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కె.విజయలక్ష్మి, కె.మూన, నీలం శ్రీనివాస్, లక్ష్మినారాయణ, శ్రీనివాస్‌నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు కె.బాలకృష్ణ, కె.శంకర్, ఆర్.చోక్లానాయక్, హర్షనాయక్, రంగా, ఎం.లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.


చిలకమర్రి స్టేజీ వద్ద తీజ్ సంబురాల్లో గిరిజన మహిళలు

ఎయిమ్స్‌కు ఎదురుచూపులేనా?

- ఏర్పాటు విషయంలో స్పష్టత కరవు
- నిధుల కేటాయింపులోనూ సందిగ్ధం

విభజన చట్టంలో పేర్కొన్న విధంగా తెలంగాణ రాష్ట్రానికి ఎయిమ్స్ మంజూరు చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఆ తర్వాత దీనిపై కార్యాచరణ ప్రారంభించకపోవడంతో ఇప్పటికీ అస్పష్టత వీడటం లేదు. ఒక వేళ ఎయిమ్స్‌ను ఏర్పాటుచేస్తే దానిని బీబీనగర్ సమీపంలోని రంగాపురంలోని నిమ్స్ ప్రాంగణంలోనే ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ప్రకటించారు. దీనికి కావాల్సిన భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి కేంద్రానికి నివేదించింది. అయినా ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదు.

-ఈనాడు యాదాద్రి
- న్యూస్‌టుడే, బీబీనగర్



బీబీనగర్ నిమ్స్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి కేసీఆర్ (దాచిన చిత్రం)

అఖిల భారత వైద్య విజ్ఞానసంస్థ (ఎయిమ్స్) ఏర్పాటుకు రెండున్నరేళ్లగా ఎదురుచూపులు తప్పడం లేదు. ఆంధ్రప్రదేశ్ సహా దేశంలోని 9 రాష్ట్రాల్లో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని.. దీని కోసం రానున్న బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని.. అయితే తెలంగాణ ఎయిమ్స్ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈ ఏడాది జనవరి 11న భువనగిరి ఎంపీ బూరనర్సయ్య గౌడ్‌కు కేంద్ర కుటుంబ సంక్షేమం, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. దీంతో బూర నర్సయ్య సహా అధికార పార్టీ ఎంపీలు కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీని కలిసి ఎయిమ్స్ ఏర్పాటుపై విన్నవించడంతో తెలంగాణ ఎయిమ్స్‌కు త్వరలో నిధులను అందిస్తామని ఆయన ఫిబ్రవరి 10న పార్లమెంటులో ప్రకటించారు. ప్రకటన చేసి ఆరు నెలలు గడుస్తున్నా, తదుపరి కార్యాచరణ లేకపోవడంతో ఇక్కడి ప్రజలు మెరుగైన వైద్య సదుపాయాల కోసం ఇంకా పట్నం బాటే పడుతున్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన వైద్య సదుపాయాలు అందాలంటే ఎయిమ్స్‌ను ఏర్పాటు చేయాలని అప్పటి యూపీఏ ప్రభుత్వం విభజన చట్టంలో ఈ ఆసుపత్రి ఏర్పాటును పొందుపరిచింది. రాష్ట్రానికి కేటాయించనున్న ఎయిమ్స్‌ను రహదారి, రైల్వే, విమాన రవాణా సౌకర్యాలున్న బీబీనగర్ నిమ్స్‌లో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రానికి విన్నవించారు. ఇక్కడి వసతులను ఆయన 2015 జనవరి 20న స్వయంగా పరిశీలించారు. ఎయిమ్స్‌కు కావాల్సిన దాదాపు 400 ఎకరాలలో రెవెన్యూ అధికారులు ఇప్పటికే 301.31 ఎకరాలను రంగాపురం, కొండమడుగు పరిధిలో సేకరించారు. మరో 50 ఎకరాలను నిమ్స్‌కు సంబంధించిన భూములను తీసుకున్నారు. వీటన్నింటి నివేదికలు కేంద్రానికి పంపినా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేకపోవడం గమనార్హం.

త్వరలోనే నిధులు వస్తాయని ఆశిస్తున్నాం

– డా.బూర నర్సయ్యగౌడ్, పార్లమెంటు సభ్యుడు, భువనగిరి

పది రోజుల క్రితం కేంద్ర మంత్రి నడ్డాను కలిశాం. నిధులు కేటాయింపునకు కావాల్సిన సప్లిమెంటరీ బడ్జెట్ దస్త్రం సిద్ధమవుతోందని, త్వరలోనే తెలంగాణ ఎయిమ్స్‌కు నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీకీ ఈ విషయంపై విన్నవించారు.

ఆ నిల్వలు ఏమయ్యాయి..?

(మొదటి పేజీ తరువాయి) కేసు నమోదు చేశారు. ఈ కేసులో వర్రా వెంకటరెడ్డి, బోగాల శ్రీనివాసరెడ్డి సహ ఇతర భాగస్వాములు అరెస్టు అయి బెయిల్‌పై బయటకు వచ్చారు.

భాగస్వాముల మధ్య విభేదాలతోనే వెలుగులోకి..

ప్రభుత్వానికి బియ్యం ఇవ్వకుండా ఎగ్గొట్టే ఉద్దేశంతో మిల్లు నిర్వాహకులు సీఎంఆర్ ధాన్యాన్ని తమ రైసు మిల్లులో కాకుండా హుజూర్‌నగర్‌లోని లక్ష్మిగణపతి గోదాములో దాచారు. క్రిమినల్ కేసుల సమయంలో కూడా ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు పడ్డారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత వర్రా వెంకటరెడ్డి గోదాముకు వెళ్లి తమ మిల్లు పేరిట నిల్వ చేసిన ధాన్యం వివరాలు కోరగా.. అలాంటివేమీ లేవని సమాధానం ఎదురైంది. ఈ ధాన్యాన్ని మిల్లు భాగస్వామి ఒకరు మిగతా భాగస్వాములకు టోపీ పెట్టి తనపేరిట, తన సోదరుడి పేరిట మార్చుకుని మిర్యాలగూడెంలోని ఓ బ్యాంకు నుంచి రూ.67 లక్షల రుణం పొందినట్లు వర్రా వెంకటరెడ్డి గుర్తించారు. దీంతో ఆయన గోదాములో ధాన్యం నిల్వ సంబంధిత పత్రాలతో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యం తాలూకు ధాన్యం లక్ష్మిగణపతి గోదాములో ఉందని, స్వాధీనం చేసుకొని కేసు నుంచి విముక్తి చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు రంగంలోకి దిగటంతో ఈ బండారం బయట పడింది.

ధాన్యం ఏమైంది?

ధాన్యం నిల్వల కోసం పౌరసరఫరాల అధికారి అనురాధ, జిల్లా మేనేజర్ బాణోతు రామ్‌పతిలతో కలిసి వర్రా వెంకటరెడ్డి బుధవారం హుజూర్‌నగర్‌లోని గోదాముకు వచ్చారు. గోదాము యజమాని రాంబాబును లక్ష్మీ శ్రీనివాస పార్‌బాయిల్డ్ మిల్లు ధాన్యం వివరాలు అడగగా అలాంటి నిల్వలు ఏవీ లేవని ఆయన సమాధానం ఇచ్చారు. దీంతో ఆగ్రహించిన వెంకటరెడ్డి మిల్లు మేనేజింగ్ పార్ట్‌నర్ అయిన తనకు తెలియకుండా ధాన్యం బయటకు ఎలా వెళ్లింది, ఇతర పేర్ల మీదకు ఎలా మారిందని ప్రశ్నించారు. ధాన్యం నిల్వ ఉందని వచ్చిన అధికారులకు అసలు అది ఎక్కడకు పోయిందో అర్థం కాక విచారణ నిమిత్తం ఆ గోదామును సీజ్ చేశారు. ధాన్యం నిల్వలు ఏమయ్యాయనే కోణంలో విచారణకు ఉపక్రమించారు. ఆ ధాన్యం రాబట్టేందుకు కసరత్తు ప్రారంభించారు. దీనిపై విచారణ జరుపుతున్నామని అధికారులు విలేకర్లకు తెలిపారు.

శివ..శివా..!

(మొదటి పేజీ తరువాయి) దక్కించుకున్న మూడు నెలల్లోపు మొత్తం డబ్బులను చెల్లించాలి. గడువులోపు చెల్లించకుంటే దానిని రద్దు చేసి మళ్లీ దుకాణాలకు టెండరును పిలిచే హక్కు దేవస్థాన ఉన్నతాధికారులకు ఉంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. టెండరు దక్కించుకున్న వారు ఆ డబ్బులను సక్రమంగా చెల్లించడం లేదు. ప్రస్తుతం రూ.అరకోటిపైనే బకాయిలున్నా అధికారులు వాటి వసూలులో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నారు. దుకాణదారుల నుంచి ఇక్కడి అధికారులకు, ప్రజాప్రతినిధులకు ముడుపులు ముట్టడం వల్లే ఈ వసూళ్లలో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నారనే విమర్శలున్నాయి. దుకాణదారులు నిర్ణీత ధరలను ఉల్లంఘిస్తున్నారు. ప్రతి వస్తువుపై రూ.4 నుంచి రూ.5 అదనంగా అమ్మి భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో పలు పనులకు టెండర్లను ఆహ్వానించనున్న దృష్ట్యా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నూతన ఈవోపైనే ఉంది.

వసతుల కల్పనలో నిర్లక్ష్యం

ప్రతి అమావాస్య నాడు గుట్టపైన దాదాపు 50 వేలకు పైగా భక్తులు బస చేస్తుంటారు. వీరికి కనీస వసతులను కల్పించడంలో దేవస్థాన అధికారులు విఫలమవుతున్నారు. సాక్షాత్తు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి కొంత కాలంగా ప్రతి అమావాస్యకు ఇక్కడికి వస్తున్నారు. భక్తులకు కలుగుతున్న అసౌకర్యాలను గతంలో ఆమె ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఇప్పటికీ వసతుల కల్పనలో భక్తుల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. పలు ఖర్చుల పేరుతో భక్తులను నిలువుదోపిడీ చేస్తున్న అధికారులు వారికి కల్పించాల్సిన వసతులపైన మాత్రం శ్రద్ధ పెట్టడం లేదు. పర్వదినాల్లో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారింది. అమావాస్య లాంటి రోజుల్లో గుట్టపైకి ప్రైవేటు వాహనాలు రాకుండా చూస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు ఈ దిశగా ఆలోచించాలని భక్తులు వేడుకుంటున్నారు.

కుమ్మక్కు కుదరదు.. దందా సాగదు

(మొదటి పేజీ తరువాయి) రైతుల సరకులకు డబ్బు చెల్లింపు విషయంలో వ్యాపారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెటింగ్ శాఖ చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇందుకోసం సాదకబాధకాలను, ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండేందుకు సమాలోచనలు చేస్తోంది. దూర ప్రాంత వ్యాపారులు సరకులు కొనుగోలు చేసి డబ్బులు సకాలంలో రైతులకు చెల్లించకుంటే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీని నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టడంపై ప్రభుత్వం యోచిస్తోంది.

మౌఖిక ఉత్తర్వులు వచ్చాయి

శెంషేర్, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి, మోత్కూరు



ఒకే లైసెన్స్ విధానంపై ప్రభుత్వం మౌఖిక ఉత్తర్వులు ఇచ్చి, సలహాలు, సూచనలను కోరింది. ఈ విధానం వల్ల ఎదురయ్యే సమస్యలను ముందుగానే చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు మా శాఖలోని అనుభవజ్ఞుల నుంచి సమాలోచనలు చేస్తోంది. మెరుగైన నిబంధనలతో ఈ కొత్త విధానం అమలులోకి రావడం తథ్యం.

రైతులకు మేలు

ఈ నిర్ణయంతో రైతులకు మేలు కలిగే అవకాశాలున్నాయి. వ్యవసాయ మార్కెట్లు పాలకవర్గాల కనుసన్నల్లో నడుస్తాయన్నది నిజం. కొనుగోలుదారులు, కమీషన్‌దారులు చేసే జీరో దందాలను చూసీ చూడనట్లుగా వ్యవహరించేందుకు ప్రతినెలా పాలకవర్గాలకు నజరానాల రూపంలో ముట్టజెప్పటంతో పాటు రాజకీయ పార్టీల కార్యక్రమాలకు చేయూత ఇస్తుంటారనే ఆరోపణలున్నాయి. ఇది ప్రతీ వ్యవసాయ మార్కెట్ పరిధిలో జరిగే తంతే. రైతులు పెద్ద ఎత్తున ధాన్యాన్ని మార్కెట్‌కు తెచ్చారంటే ఆ రోజు కొనుగోలుదారులకు పంట పండినట్లే. అందరూ కుమ్మక్కై మద్దతు కంటే తక్కువకు కొనుగోలు చేయడం సర్వసాధారణంగా మారింది. దానికి తోడు రైతులకు తఖ్‌పట్టీ ఇవ్వకుండా వివిధ రకాల ఛార్జీలను మోపి, తెల్లకాగితం మీద రాసిచ్చి చేస్తున్న దోపిడీ అదనం. అటు గిట్టుబాటు ధర దక్కకపోవడం, ఇటు వచ్చిన డబ్బులో కోత విధించడంతో రైతులకు నష్టమే మిగులుతోంది. సర్కారు తాజా నిర్ణయంతో బయటి కొనుగోలుదారులు వచ్చి కొనుగోలు చేస్తే పాలకవర్గాలు వారిని శాసించే పరిస్థితి ఉండదు. వ్యాపారులు, పాలకవర్గాల ఆగడాలకు అడ్డుకట్ట వేసినట్లేనని రైతులు పేర్కొంటున్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో... ఉమ్మడి నల్గొండ జిల్లాలో 19 వ్యవసాయ మార్కెట్లున్నాయి. ఇందులో నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, నకిరేకల్, దేవరకొండ, హాలియా, నిడమనూరు, ఆలేరు, చౌటుప్పల్, చిట్యాల, భువనగిరి, మోత్కూరు, మాల్.. తదితర మార్కెట్లు ప్రధానమైనవి. వరి, కందులు, వేరుసెనగ, పెసలు, తదితర పంటల అమ్మకాలు జోరుగా సాగుతుంటాయి. ఒక్కో మార్కెట్‌కు సీజన్లో లక్షల క్వింటాల ధాన్యం వస్తుంది. వ్యాపారులు సీజన్లో కుమ్మక్కై ధరలను తగ్గిస్తున్నారు. ఇలా ప్రతీసారి మద్దతు ధరకంటే తక్కువ ధరలకే ధాన్యం కొనుగోలు చేస్తారు. పత్తికి మాత్రమే కొంతవరకు మేలైన ధర దక్కుతుంది. వ్యాపారులు బహిరంగ మార్కెట్లో అవే పంటలను అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ సారి కంది రైతులనైతే నిలువునా ముంచేశారు. వీటిన్నింటికీ ఒకే లైసెన్స్ విధానం వల్ల చుక్కెదురు కానుంది. వ్యాపారి ఎక్కడి నుంచి వచ్చినా ఇక్కడున్న కమీషన్‌దారుల సహకారంతో మార్కెట్‌లో కొనుగోలు చేయవచ్చు. ఆన్‌లైన్ ద్వారా కూడా కొనవచ్చు.

75 శాతం హాజరు ఉండాలి: ఎంజీయూ వీసీ

ఎంజీయూ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని ఆయా కళాశాలల్లో వివిధ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు విద్యా సంవత్సరానికి గాను 75శాతం హాజరు తప్పక ఉండాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు సరైన హాజరు శాతం లేని పక్షంలో పరీక్షలకు అనుమతించేది లేదని స్పష్టం చేశారు. కళాశాలల నిర్వాహకులు బయోమెట్రిక్ విధానం నిబంధనను పాటించాలని కోరారు.

ఒంటికి యోగా మంచిదేగా..


యోగా ఉపాధ్యాయుడు ఆర్. శ్రీనివాస్ పర్యవేక్షణలో యోగా సాధన చేస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ,న్యూస్‌టుడే: ప్రాచీన యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించగా దేశంలో ప్రతి ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించటంతో పాటుగా తగిన గుర్తింపునిస్తున్నారు. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే మిర్యాలగూడ కేంద్రీయ విద్యాలయంలోని విద్యార్థులు నిత్యం యోగా సాధన చేస్తూ జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గతనెల 24 నుంచి 26 వరకు ఘట్‌కేసర్ కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన ప్రాంతీయ స్థాయి యోగా పోటీల్లో నలుగురు విద్యార్థులు తమ అత్యద్భుతమైన యోగా విన్యాసాలతో అందరినీ మెప్పించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల మధ్యప్రదేశ్‌లోని బోపాల్‌లో జాతీయ స్థాయిలో నిర్వహించే యోగా పోటీలలో పాల్గొననున్నారు. పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థిని ఎండీ లుబ్నా ఫిర్దోస్, మారం మహీధర్, ఎనిమిదో తరగతి విద్యార్థి వడ్డేపల్లి హరిచరణ్‌తేజ, ఆరోతరగతి విద్యార్థి కె.సోమశేఖర్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో యోగా ఉపాధ్యాయుడు శ్రీనివాస్ విద్యార్థులకు నిత్యం పాఠశాలలో యోగాసనాలు సాధన చేయిస్తున్నారు. వేసవి సెలవుల్లో సైతం ఆసక్తికలిగిన విద్యార్థులకు కఠోర యోగా విన్యాసాలపై శిక్షణ అందించారు. విద్యార్థులకు తగిన ఆహార అలవాట్లు నేర్పుతూ వారిని మెరికలుగా తీర్చిదిద్దారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు విద్యార్థులను ఎక్కడ యోగా పోటీలు జరిగినా అక్కడి పంపుతూ వారిని ఉత్సాహ పరుస్తున్నారు. కుటుంబ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యార్థులు అంచెలంచెలుగా ఎదుగుతున్నారు.

> 'ఏకాగ్రత పెరిగే కొద్దీ జ్ఞానం ఎక్కువ పొందవచ్చు... ఏకాగ్రతే జ్ఞాన సముపార్జనకు ఏకైక మార్గం...అది యోగాతోనే సాధ్యం....'
> -స్వామి వివేకానంద


జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసరావు(దాచిన చిత్రం)

ప్రాంతీయ పోటీల్లో రెండుసార్లు వెండి పతకం సాధించిన ఎండీ లుబ్నాఫిర్దోస్



మిర్యాలగూడ పట్టణానికి చెందిన లుబ్నా ఫిర్దోస్ తండ్రి మౌజిజ్ హుస్సేన్ పోలీసు శాఖలో పని చేస్తుండగా తల్లి నస్రీన్ ప్రైవేటు ఉపాధ్యాయురాలు. ఏడో తరగతి చదువుతున్న లుబ్నాఫిర్దోస్ ఏడాది నుంచి యోగా సాధన చేస్తున్నారు. గతేడాది ఆగస్టు 16, 17 తేదీల్లో క్లస్టర్ స్థాయి యోగా పోటీల్లో బంగారు పతకం సాధించగా, ప్రాంతీయ స్థాయి పోటీల్లో వెండి పతకం సాధించారు. ఈ ఏడాది కూడా ప్రాంతీయ స్థాయిలో వెండి పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. యోగా ఉపాధ్యాయుడు తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను పతకాలు సాధించినట్లు లుబ్నాఫిర్దోస్ తెలిపారు.

అంచెలంచెలుగా పతకాలు సాధిస్తున్న సోమశేఖర్



మిర్యాలగూడ పట్టణానికి చెందిన వీఆర్వో రేణుక, నర్సయ్యదంపతుల కుమారుడు కె.సోమశేఖర్. స్థానిక కేంద్రీయ విద్యాలయంలో ఆరోతరగతి చదువుతున్నారు. గతేడాది క్లస్టర్ స్థాయి యోగా పోటీల్లో బంగారుపతకం, ప్రాంతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించారు. గతనెల 24న ఘట్‌కేసర్ కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన యోగా పోటీల్లో నాలుగో స్థానం పొందారు. కష్టమైన పలు ఆసనాలు సులువుగా వేస్తూ సోమశేఖర్ అందరిని మెప్పిస్తున్నారు.

జాతీయ పోటీలలో ప్రతిభ చూపిన మారం మహీధర్



పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మారం పద్మజ, శ్రీనివాస్ దంపతుల కుమారుడు మారం మహీధర్ ఏడోతరగతి చదువుతున్నారు. శరీరాన్ని తాడులాగా వంచుతూ అన్నిరకాల ఆసనాలు సులభంగా వేస్తున్నారు. 2016 సెప్టెంబరులో బాసరలో తెలంగాణ యోగా ఫెడరేషన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రథమ స్థానం పొందారు. 2016 అక్టోబరులో కర్నాటక రాష్ట్రంలో యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చూపి మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. తాజాగా ఘట్‌కేసర్‌లో ప్రాంతీయ యోగా పోటీల్లో కాంస్య పతకం సాధించి జాతీయ స్థాయికి రెండోసారి ఎంపికయ్యారు. క్రమశిక్షణతో సాధన చేస్తున్నానని జాతీయ స్థాయిలో పతకం సాధించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు.

రెండోసారి జాతీయ సాయి యోగా పోటీలకు ఎంపికైన వడ్డేపల్లి హరిచరణ్‌తేజ



మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యంగ్య చిత్రకారుడు వడ్డేపల్లి వెంకటేశ్, రేణుక దంపతుల కుమారుడు వడ్డేపల్లి హరిచరణ్‌తేజ. స్థానిక కేంద్రీయ విద్యాలయంలో ఎనిమిదో తరగతి చదువుతున్నారు. పలు ఆసనాలను సులువుగా వేస్తున్న హరిచరణ్‌తేజ వరుసగా రెండోసారి జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. 2016లో గోల్కొండ, గచ్చిబౌలిలో జరిగిన యోగా పోటీల్లో బంగారుపతకం సాధించారు. దిల్లీలో జాతీయ స్థాయిలో నిర్వహించిన యోగా పోటీల్లో ప్రతిభ కనబరచి మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. తాజాగా ఘట్‌కేసర్‌లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో బంగారుపతకం సాధించాలనేది తనలక్ష్యమని హరిచరణ్‌తేజ తెలిపారు. యోగా ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రోత్సాహంతో పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

వరప్రదాయిని వరలక్ష్మీదేవి

18న యాదాద్రిలో సామూహిక వ్రతాలు

ఉచితంగా పూజ సామగ్రి పంపిణీ



యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: లక్ష్మీ మాసంగా పిలిచే శ్రావణమాసం పవిత్రమైన కాలంగా కొలుస్తారు. పున్నమినాడు శ్రావణ నక్షత్రం ఏర్పడడంతో శ్రావణమాసంగా పిలుస్తారు. స్త్రీలకు సంతాన సౌభాగ్యాలను ప్రసాదించే నాగులచవితి, వరలక్ష్మీ వ్రతాలకు విశిష్ట మాసమిది. అందుకే మహిళలు ఈ నెలకు అత్యంత ప్రాధాన్యమిస్తూ పూజలు నిర్వహిస్తారు. లక్ష్మీపార్వతులకు పూజలు నిర్వహిస్తారు. వరలక్ష్మి వ్రతంతోపాటు సోమ, మంగళ, శుక్ర, శనివారాల్లో ఇష్టదైవాలకు వ్రతాలు, ప్రత్యేక పూజలు జరపడం ఆచారం. సకల సిరి సంపదలను కురిపించే శ్రీ వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం నిర్వహిస్తారు. కైలాసంలో పార్వతీదేవికి కలిగిన సందేహాన్ని తీర్చేందుకు మహాశివుడు శ్రావణమాస విశిష్టతను వివరించారని పురాణాలు చెబుతున్నాయి. పుణ్య స్త్రీలకు జీవితాంతం సకల సౌభాగ్య సంపదలను ప్రసాదించే శక్తి ఈ మాసంలో నిర్వహించే వరలక్ష్మి వ్రతానికి గల విశిష్టతను శివుడు పార్వతికి వివరించారు.

మగధ దేశం కుండినమను అను పట్టణంలో గృహిణి చారుమతికి స్వప్నంలో లక్ష్మీదేవి కనిపించి శ్రావణ శుక్రవారం పూజిస్తే సకల ఐశ్వర్యాలను ప్రసాదిస్తానని చెప్పింది. ఆ దేవి చెప్పిన ప్రకారం వ్రతాన్ని నిర్వహించిన చారుమతి సకల వరాలు పొందిందని పురాణాలు చెబుతున్నాయి.

ఈ విధంగా..

ముగ్గులు వేసి, మండపాలు ఏర్పరిచి, బియ్యం పోసి మధ్యలో కలశం ఏర్పాటు చేయాలి. కలశంపై టెంకాయను ఉంచి వరలక్ష్మి దేవిని ఆవాహన జరిపి పూజలు చేపట్టాలి. 12 రకాల పిండి వంటలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి ముత్తైదువులకు భోజన ఏర్పాట్లు చేయాలి.

ఆచరణతో..

వ్రత నిర్వహణలో గంధం, పండ్లు, వస్త్రాల పంపిణీ భోజన ఏర్పాట్లతో ఫలితాలు దక్కుతాయని పండితులు చెబుతున్నారు.

దీపారాధన..

దీపారాధనలో ఐదు ఒత్తులను వెలిగిస్తారు. తొలి ఒత్తి భర్త సంక్షేమం.. రెండో ఒత్తి సంతాన ప్రాప్తి.. మూడో ఒత్తితో పుట్టిల్లు, మెట్టినిల్లు సంక్షేమం కలుగుతంది. నాలుగో ఒత్తి ద్వారా కీర్తి, గౌరవం, ఐదో ఒత్తి దీపారాధనతో అరిష్టాల నుంచి విముక్తి కల్పిస్తుందని భక్తుల విశ్వాసం.

- ఈ మాసమంతా ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబర్చడం మన సంప్రదాయం. వరలక్ష్మి వ్రతం.. శ్రీకృష్ణ జయంతి.. విష్ణుసుదర్శన జయంతి పర్వాలతోపాటు రాఖీ పౌర్ణమి వేడుకలు కొనసాగే విశిష్ట మాసంలో మహిళలు ఇష్ట దేవుళ్లను కొలుస్తూ పూజించడం ఆచారం. కుటుంబ సంక్షేమాన్ని కోరుతూ మహిళలు చేపట్టే శ్రావణ (వర) లక్ష్మి వ్రతాల నిర్వహణకు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సంసిద్ధమవుతోంది. ఉచితంగా పూజా సామగ్రిని అందించి సామూహిక వ్రతాలను ఈనెల 18న నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. గీత వెల్లడించారు.

పెరటి చెట్లు... పండ్లనిచ్చు...!

స్థలం తక్కువ.. ఫలితం ఎక్కువ

మిర్యాలగూడ టౌన్, న్యూస్‌టుడే: పట్టణాల్లో తక్కువ స్థలంలో పండ్ల చెట్లు వేసుకుని ఎక్కువ ఫలితాలను పొందవచ్చుననీ చెపుతున్నారు రైతు వంకాయలపాటి వెంకటేశ్వరరావు. మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక అశోక్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఊట్లపల్లికి చెందిన రైతు వంకాయలపాటి వెంకటేశ్వరరావు తన ఇంట్లో ఉన్న అతి తక్కువ మృత్తిక స్థలంలో పలు రకాల పండ్ల చెట్లను వేశారు. ప్రస్తుతం ఈయన వేసిన ద్రాక్ష పండ్ల చెట్టు గుత్తులు గుత్తులుగా విరగ కాస్తోంది. ఇంటి డాబాపై వరకు ఆ చెట్టు ఎదిగి అక్కడక్కడా మొత్తం సుమారు 150 వరకు ద్రాక్ష పండ్ల గుత్తులు కాశాయి. పూర్తిగా సేంద్రియ, వర్మీ కంపోస్టు ఎరువులను ఈయన వాడుతున్నారు. ఎలాంటి రసాయనాలు చల్లకుండానే ద్రాక్ష పండ్లు గుత్తులుగా కాశాయి. ఇంతేకాకుండా ఇదే స్థలంలో ఈయన పలు సీతాఫలం చెట్ల తోపాటుగా ఆపిల్, మామిడి చెట్లను కూడా పెంచుతున్నారు. ఈ విధంగా ఇంటి పెరట్లో పండ్ల చెట్ల పెంపకం వల్ల మార్కెట్లో పండ్లకు మంచి గిరాకీ ఉండటంతో పాటుగా తక్కువ స్థలంలోనే మంచి ఫలితాలను పొందేందుకు వీలవుతుందని రైతు వెంకటేశ్వరరావు చెపుతున్నారు. రసాయనాలు లేకుండా పండ్లను పెంచుకుని తింటే రోగాలు వచ్చే అవకాశాలు తగ్గిపోతాయని ఆయన తెలిపారు. ఈ చెట్లకు తెగుళ్లు వచ్చినా కూడా ఈయన వేప నూనెనే చల్లుతారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల పండ్ల దిగుబడి కూడా బాగా వస్తుందనీ ఆయన పేర్కొంటున్నారు. మొత్తానికి పట్టణ ప్రాంతాల్లో తక్కువ స్థలం ఉన్నప్పటికీ పండ్ల చెట్ల పెంపకం ద్వారా లాభపడవచ్చని ఈయన నిరూపిస్తున్నారు.



ఇంటిలోని పెరట్లో తక్కువ స్థలంలో వేసిన పండ్ల మొక్కలు


పెరట్లో వేసిన ఆపిల్ పండ్ల చెట్టు


ద్రాక్ష గుత్తులను చూపుతున్న రైతు వెంకటేశ్వరరావు

కష్టాలందు... సాయానికి ముందు...

- నిరుపేదలకు అండగా స్టాస్ స్వచ్ఛంద సంస్థ
- ఆదర్శంగా నిలుస్తున్న సంస్థ సభ్యులు


హరితహారంలో మొక్కలు నాటుతున్న సభ్యులు

తుంగతుర్తి, న్యూస్‌టుడే: మేఘుడు తన దగ్గర నీరు లేకున్నా ప్రజల కోసం సముద్రుడి దగ్గరి నుంచి నీరు తెచ్చి వాన రూపంలో ప్రజలకు వర్షాన్ని ఇచ్చి ఆదుకుంటాడు. అదేవిధంగా దానం చేయాలనే గుణం ఉండాలి కాని తన దగ్గర లేకున్నా కొందరు ఇతరుల దగ్గరనుంచి తెచ్చైనా దానం చేసి అనేక మంది నిరుపేదలకు అండగా ఉంటున్నారు స్టాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థసభ్యులు. ఉమ్మడి జిల్లాలో అనేక చోట్ల పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

స్నేహితుడి జ్ఞాపకార్థం ఏర్పాటైన సంస్థ

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కార్తిక్ రెడ్డి తన సోదరుడు ప్రవాస భారతీయుడు అనారోగ్యంతో బాధపడుతుండగా రక్తం అందక చనిపోయాడు. స్నేహితుడు చనిపోవడం చూసి చలించిపోయిని కార్తిక్ రెడ్డి ఇకమీదట ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలనే ఆలోచనతో 2012లో హైదారాబాదులో స్టాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థను నెలకొల్పారు. ఈ సంస్థలో సుమారు 5 వేల మంది సభ్యులుగా చేరారు. వారు సంపాదించే జీతంలో కొద్దిమేర సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 17 జిల్లాల్లో ఈ సంస్థ ద్వార సేవా కార్యక్రమాలను సభ్యులు నిర్వహించి నిరుపేదలు, అనాథలకు అండగా నిలుస్తున్నారు.

- ఎనిమిది రకాల సేవా కార్యక్రమాలు: సంస్థ ద్వారా 8 రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించాలనే సంస్థ లక్ష్యం. 1 వెలుగు, 2 ఆసరా, 3 వారధి, 4 భూమిపుత్ర, 5 సుభిక్ష, 6 ఆయుష్షు, 7 బాధ్యత, 8 ప్రాణదాత అనే కార్యక్రమాల పేరుతో సేవాకార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

ఏడాదికి రెండు సార్లు రక్తదానం


నూతనకల్‌లో విద్యార్థులకు రాతపుస్తకాలు, పెన్నులు, అట్టలు అందజేసిన సంస్థ సభ్యులు

తలసేమియా వ్యాధితో బాధ పడే వారి కోసం సంస్థ సభ్యులు ఏడాదికి రెండు సార్లు రక్తదానాన్ని నిర్వహిస్తారు. అంతేగాక ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉన్నా వారి **ఫోన్ నెంబరు 8886464565** కు ఫోన్ చేస్తే రక్తాన్ని ఏర్పాటు చేసేందుకు సభ్యులు సిద్ధంగా ఉంటారు.

జిల్లాలో సేవాకార్యక్రమాలు

2015-16 లో జిల్లాలోని 550 అనాథ విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లు, ప్యాడ్‌లను అందించారు.

- 2016-17 లో జిల్లాలోని 655 విద్యార్థులకు రాతపుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు అందించారు.
- తాటిపాములకు చెందిన ఇద్దరి విద్యార్థులను దత్తత తీసుకుని వారికి అండగా ఉంటూ వారి విద్య కోసం సహకరిస్తున్నారు.
- సూర్యాపేటలోని ఆలేటి ఆటం అనాథాశ్రమం లో వారికి సరుకులను అందిస్తుంటారు.

సేవే లక్ష్యంగా –దయాయాదవ్, సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి

జీతంలో ఐదు శాతం సేవా కార్యక్రమాలకు వినియోగిస్తుంటాను. మా సంస్థలోని సభ్యులు కూడా ప్రతి నెల తమ జీతం నుంచి సంస్థకు ఆర్థిక సాయం చేస్తారు. వారు ఇచ్చిన సొమ్ముతో ఏసేవా కార్యక్రమాలు చేయాలో నిర్ణయించుకుని అమలు చేస్తాం.

ఎంతో తృప్తిగా ఉంది

–డాక్టర్ వడ్డేపల్లి రవి, ప్రముఖ నేత్రవైద్యుడు, సూర్యాపేట

సంస్థ ద్వారా తుంగతుర్తి నియోజక వర్గంలో అనాథలైన విద్యార్థులకు రాత పుస్తకాలు అందిస్తాం. అందుకు ఆర్థిక సాయం చేస్తారా అని సభ్యులు అడిగారు. అందుకు నేను ముందుకు రావటంతో సభ్యులు నాతోనే విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఇతర వస్తువలు ఇప్పించారు. నేరుగా విద్యార్థులకు వద్దకు వెళ్లి వారి పరిస్థితులను తెలుసుకుని వారికి సాయం చేయటం నాకు ఎంతోతృప్తిని కల్గించింది.


అనాథలకు అన్నదాన కార్యక్రమంలో సంస్థ సభ్యులు

దాత సహకారం మరువలేనిది –జి.కావ్య

నిరుపేద కుటుంబాల్లోని మాలాంటి వారి కోసం సంస్థ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం. వారిచ్చిన రాత పుస్తకాలను వినియోగించుకుని మేము కూడా సేవ చేసే విధంగా ఎదుగుతాం.

సరదా సాధన.... అదే పోషణ

మిమిక్రీలో దిట్ట వజ్జె ఉపేందర్

జాజిరెడ్డిగూడెం,న్యూస్‌టుడే: ధ్వన్యణుకరణ(మిమిక్రీ)ను ప్రాణంగా భావిస్తూ మరో వైపు చదువును కొనసాగిస్తూ పలువురి ప్రశంసలు, బహుమతులు అందుకున్నారు జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన వజ్జె ఉపేందర్. సరదాగా అలవాటు చేసుకున్న ధ్వన్యణుకరణ జీవనోపాధికి దారిచూపింది. పక్షుల అరుపులు, హీరోల డైలాగ్‌లు, రాజకీయనాయకుల మాటలను అనుకరిస్తూ ఎన్నో నేర్చుకోవడానికి పరితపించే వారు. తనకు వచ్చిన గొంతులను పాఠశాలల్లో నిర్వహించే చిన్న చిన్న కార్యక్రమాల్లో అనుకరించే చేసేవారు. అతని గొంతు చప్పుడు తోటి మిత్రులను, ఉపాధ్యాయులను ఆకట్టుకుంది. దీంతో సాధన చేయడం ఆరంభించారు.

132 ప్రదర్శనలు... ఉపేందర్ ఇప్పటి వరకు 132 ప్రదర్శనలు చేశారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్‌లో నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మిమిక్రీ పోటీలో ప్రదర్శనలు చేసి ప్రశంసలు అందుకున్నారు.

- ఇటీవల యాదగిరి(సప్తగిరి) ఛానల్‌లో ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకున్నారు.
- హైదరాబాద్‌లో లోకల్ ఛానల్, రెండు, మూడు వెబ్ ఛానళ్లలో ప్రదర్శనలు చేశారు.

సినిమాలో హాస్యనటుడు కావడమే లక్ష్యం

మిమిక్రీలో ఇంకా మంచి పేరు సంపాదిస్తాననే నమ్మకం నాకుంది. తరువాత సినిమాలో మంచి కమెడీయన్‌గా నటించాలనేది నా లక్ష్యం. మిమిక్రీ పితామహుడు నేరెళ్ల వేణుమాధవ్, ఆంటోని రాజు, మల్లెల రమేష్, ఆర్ సీఎం రాజులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుతాను.


యాదగిరి(సప్తగిరి) ఛానల్‌లో ప్రదర్శనలో పాల్గొన్న వజ్జె ఉపేందర్, తదితరులు


ప్రదర్శనలు ఇస్తున్న ఉపేందర్

ఆరోగ్యానికి చిరుధాన్యం



కంపసాగర్ కేవీకే



కంపసాగర్‌లో బిస్కెట్ల తయారీపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కంపసాగర్(త్రిపురారం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలు స్వయంగా ఉపాధి పొందడానికి కంపసాగర్ పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) వారు మహిళలకు వివిధ రకాల విలువాధారిత ఉత్పత్తులపై, బిస్కెట్లు, కొవ్వొత్తులు, చేపల పచ్చడి, పేపర్ బ్యాగుల తయారీపై శిక్షణ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వరితో పాటు చిరు ధాన్యాలైన రాగులు, జొన్నలు, కొర్రలు, సజ్జలు ఆహారంగా తీసుకుంటారు. మన ఆరోగ్య పరిరక్షణలో చిరుధాన్యాల పాత్ర ఎంతో ఉంది. మన ముఖ్యమైన ఆహారం వరి అవటం వల్ల చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు జొన్నలు, కొర్రలు మొదలైన వాటిని తక్కువగా వాడుతారు. వీటిని ముఖ్య ఆహారంగా వాడే కొన్ని ప్రాంతాల్లో కూడా వాటి వాడకం క్రమేపి తగ్గుతుంది. చిరుధాన్యాలతో ఉండే పోషక విలువలపై సరైన అవగాహన లేక అందుబాటులో తక్కువ ధరలో ఉన్నప్పటికి వాటిని సక్రమంగా తీసుకోకపోవడం వల్ల సరైన పోషక విలువలు తీసుకోలేక పోతున్నారు. చిరుధాన్యాలను నానబెట్టడం, మొలకెత్తించడం, ప్రక్రియల ద్వారా వాటిలో ఉండే సాధారణ పోషక విలువలతో పాటు అదనపు పోషక విలువలు కూడా లభిస్తాయి. చిరుధాన్యాలతో పిండి పదార్థాలతో పాటు శారీరక పెరుగుదలకు ఉపయోగపడే మాంసకృత్తులు, కాల్షియం, ఫాస్పరస్ శరీరానికి కావాల్సిన మోతాదులో ఉండటం వల్ల ఎముకలు దృఢత్వానికి సహకరిస్తాయి. ఇనుము తగు మోతాదులో ఉండటం వల్ల రక్తహీనతకు గురికాకుండా కాపాడుకోవచ్చు చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు. నేటి సమాజంలో పిల్లలు, యువత ఎక్కువగా బేకరీ పదార్థాలను తమ ఆహారపు అలవాట్లలో ముఖ్యమైన భాగం చేసుకోవడం వల్ల సరైన పోషక విలువలు శరీరానికి అందుబాటులో లేవు. బేకరీ ఉత్పత్తిలైన బిస్కెట్లు, కేకులు పఫ్‌లు మొదలైన పదార్థాలను మైదా పిండితో తయారు చేస్తారు. మైదా పిండితో ఎటువంటి పోషకాలు లభించవు. మైదా పిండితో తయారు చేసిన ఉత్పత్తులను ఎక్కువగా తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. పోషకాల గని అయిన చిరుధాన్యాలతో బేకరీ ఉత్పత్తులను తయారు చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు ఆదాయం పొందవచ్చు అనే ఆలోచనతో కృషి విజ్ఞాన కేంద్రం వారు మహిళలకు శిక్షణ ఇచ్చారు.

చిరుధాన్యాలతో తయారు చేసే తినుబండారాలు

జొన్న, రాగి, కొర్ర పిండిలతో తీపి, సాల్టు ఫ్రూట్, అరటి పండు కేక్, కొబ్బరి, మసాలా, మల్టీగ్రెయిన్, వేరుశెనగ, మల్టీగ్రెయిస్ కొబ్బరి బిస్కెట్లను తయారు చేయవచ్చు. వీటితో పాటు స్పాంజ్ కేక్, ఫ్రూట్ కేక్‌లను తయారు చేయవచ్చు.

చిరుధాన్యాల వాడకం పెరిగింది



కృష్ణవేణి, కంపసాగర్ కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త

శిక్షణ కార్యక్రమాల ద్వారా చిరుధాన్యాల వాడకం పెరిగింది. అంతేకాకుండా చిరు ధాన్యాలతో లభించే పోషకాలు కాల్షియం, ఫాస్పరస్ ఐరన్ విటమిన్లు గురించి తెలుసుకున్నారు. చిరుధాన్యాలతో బేకరి ఉత్పత్తులను తయారు చేయడం తెలుసుకున్నారు. మిర్యాలగూడ, త్రిపురారం మండలాల్లో మూడు గ్రూపులు సొంతంగా చిరు ధాన్యాలతో బేకరీ ఉత్పత్తులను తయారు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.



శిక్షణకు హాజరైన మహిళలు

అందరి కృషి వల్లే 'ఆరోగ్యలక్ష్మి' పురస్కారం

పానగల్, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ కేంద్రాల్లో అమలవుతున్న ఆరోగ్యలక్ష్మి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు పురస్కారం రావడానికి సంబంధిత శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి కృషి ఉందని జిల్లా ఐసీడీఎస్ పీడీ బి.పి.పుష్పలత అన్నారు. బుధవారం నల్గొండలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని 31 మండలాల్లో 31 ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేశారని చెప్పారు. వాటి అభివృద్ధికి రూ.24లక్షలు నిధులు విడుదల చేశారన్నారు. ప్రత్యేక వసతులు కల్పించటంతో లబ్ధిదారుల సంఖ్య పెరిగిందన్నారు. సమావేశంలో సీడీపీవోలు సక్కుబాయి, జరీనాబేగం, రత్తమ్మ, పద్మావతి, వెంకటరమణ, లావణ్యకుమారి, పద్మ, రవికుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుష్పలత

సీమాంధ్ర పెట్టుబడిదారులకు ప్రయోజనం: కోమటిరెడ్డి

✷ నయీం కేసు ఏమయ్యింది..? ✷ నిమ్స్‌ను వెంటనే ప్రారంభించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: సీమాంధ్ర పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం పలు నిర్మాణ పనులను చేపడుతుందని శాసనమండలి సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం భువనగిరి రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్ట్ రీడిజైన్ పేరిట కోట్లాది రూపాయలను వారికి తోడిపెడ్తుందని అన్నారు. స్వరాష్ట్రం వచ్చినప్పటికీ ఆంధ్ర ప్రాంతం వారే ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. ప్రైవేటు ఆస్పత్రులతో కుమ్మక్కై నిమ్స్ ఆస్పత్రిని ప్రారంభించడం లేదని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో 160 ఎకరాల్లో నిమ్స్ ఆస్పత్రిని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేటికీ పూర్తి చేయలేక పోయారని అన్నారు. పేదలకు అత్యవసర వైద్యం అందించే విధంగా నిమ్స్‌ను తీర్చిదిద్ది ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రెండు పడక గదుల ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం హామీలను అమలు పర్చాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలుకు నోచుకోకపోవడంతో ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తంగెళ్లపల్లి రవికుమార్, బర్రె జహంగీర్, ఈరపాక నర్సింహ, ముల్తానీషా, యాట నాగరాజు, బర్రె నరేష్, అఫ్రోజ్ పాల్గొన్నారు.

నయీం ఆస్తులు ఏమయ్యాయి..?

గ్యాంగ్‌స్టర్ నయీం హతమై సంవత్సరం దాటినా ఈ కేసుతో సంబంధం ఉన్న నాయకులను, పోలీసులను ఎందుకు అరెస్ట్ చేయలేదని శాసనమండలి సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. 15 సంవత్సరాలుగా ప్రజలను అన్ని రకాలుగా దోచుకున్న నయీం ఆస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. బినామీల పేరిట రూ.20వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని ఆరోపించారు. నయీం డైరీని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల నుంచి లాక్కున్న భూములను తిరిగి ఎందుకు ఇవ్వడంలేదని ఆయన ప్రశ్నించారు.

కళాశాలల్లో వసతుల కల్పనకు ప్రతిపాదనలు

★ జిల్లా ఇంటర్ విద్యాధికారి రుద్రంగి రవి

నడిగూడెం,న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, అదనపు తరగతి గదులు, విద్యార్థులకు సౌకర్యాల కల్పనకు రూ.3 కోట్లతో ఇంటర్ బోర్డుకు ప్రతిపాదనలు పంపినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి రుద్రంగి రవి తెలిపారు. బుధవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేయడానికి వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. దాతల సహకారంతో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అక్టోబరు నుంచి మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గతేడాది కంటే ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు 10 శాతం పెరిగిందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులను పోటీ పరీక్షలకు సంసిద్ధం చేసేందుకు ప్రతి కళాశాల్లో జనరల్ స్టడీస్ పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సైన్సు విద్యార్థులకు ఇప్పటి నుంచే ప్రయోగాలు నిర్వహించాలని అదేశించామన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.జానకిరాములు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించాలి

నడిగూడెం,న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 3 ఆర్స్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పరిశీలకుడు వెంకటరెడ్డి కోరారు. బుధవారం నడిగూడెం మండల విద్యావనరుల కేంద్రంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం అన్ని పాఠశాలల్లో కార్యక్రమాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో సెక్టోరియల్ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈవో సలీం షరీఫ్, సీఆర్పీలు రామారావు, గోవర్ధన్, గురుస్వామి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు వై.వెంకటరెడ్డి

దురాచారాలపై యువత పోరాడాలి


కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: దేశంలో జరుగుతున్న అనేక దురాచారాలపై యువత పోరాడాలని హైద్రాబాద్‌కు చెందిన ఫోరమ్ ఫర్ సోషల్ చేంజ్ సంస్థ కన్వీనర్ ఎం.సాంబమూర్తి అన్నారు. బుధవారం స్థానిక ఈవీరెడ్డి కళాశాలలో హ్యూమానిటీ క్లబ్ ఆధ్వర్యంలో 'సామాజిక మార్పులో యువత పాత్ర' అనే అంశంపై ఆయన అవగాహన సదస్సులో మాట్లాడారు. యువత సరైన ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. సామాజిక మార్పులో యువత ఎన్నో త్యాగాలు చేసిందన్నారు. దేశంలో భిన్న వాదనలపై అనేక సంఘర్షణలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం సాంబమూర్తిని జ్ఞాపికతో సత్కరించారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ గింజల రమణారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు వి.శ్రీనివాసరెడ్డి, లింగస్వామి, రమేష్, ఎన్.మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



సాంబమూర్తిని జ్ఞాపికతో సత్కరిస్తున్న ఈవీఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు

మాతృమూర్తి రుణం తీర్చుకోలేనిది: మంద కృష్ణమాదిగ

రఘునాథపాలెం(మఠంపల్లి), న్యూస్‌టుడే: నవమాసాలు మోసి పెంచి పెద్దచేసిన తల్లి రుణం తీర్చుకోలేనిదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. బుధవారం రఘునాథపాలెంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇరుగు పిచ్చయ్యమాదిగ తల్లి కిష్టమ్మ(92)అంతిమ యాత్రలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. మాదిగల అభ్యున్నతి కోసం తాము చేపట్టిన సుదీర్ఘ ఉద్యమంలో వెన్నంటి ఉండేలా కొడుకును ప్రోత్సహించిన త్యాగమూర్తి కిష్టమ్మకు నివాళి అర్పించేందుకు ప్రత్యేకంగా వచ్చినట్లు తెలిపారు. పిచ్చయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలక దేవబిక్షం, దేవపంగు ప్రసాద్, ఇరుగు దేవబిక్షం, మండల అధ్యక్షుడు బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్రుడు, డి.ఆరోను, ఎం.వెంకటేశ్వర్లు, సీహెచ్ నాగయ్య, కె.వెంకటేశ్వర్లు, సీహెచ్ గురవయ్య, కె.ముత్తయ్య, ఎస్ పుల్లారెడ్డి, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపాలెంలో కిష్టమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న మంద కృష్ణమాదిగ

శాలిగౌరారం ప్రాజెక్టులో పెరుగుతున్న నీటిమట్టం


నిండుకుండలా శాలిగౌరారం ప్రాజెక్టు

జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టులో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. మూసీనది నుంచి రాచకాల్వ ద్వారా వరదనీరు చేరుతుండడంతో నీటిమట్టం పెరిగి బుధవారం నాటికి 19 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు. పూర్తిస్థాయిలో నిండి అలుగుపోస్తే ఆయకట్టు కింద 7వేల ఎకరాలకు సాగునీరందుతుంది. అలుగునీరు నీరు అడ్లూరు, ఊట్కూరు, మాధారం చెరువుల్లో చేరడంతో ఆ చెరువులు నిండి ఈప్రాంత సస్యశ్యామలం కానుంది. ఇప్పటికే రైతులు ఖరీఫ్ వరినాట్లు 80 శాతం పూర్తి చేశారు. ప్రాజెక్టులోకి వరదనీటితో నిండుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – శాలిగౌరారం, న్యూస్‌టుడే


19 అడుగులకు చేరిన నీరు

రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీతకు సన్మానం

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత కొల్పుల కిష్టయ్యను బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కొల్పుల కృష్ణ, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కొల్పుల కమలాకర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం కిష్టయ్య అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి అవార్డుతో సత్కరించి చిరు ఉద్యోగిని ప్రోత్సహించిందన్నారు.

చెరువులను గుత్తేదారులకిస్తే చర్యలు

● 'ఈనాడు - ఫోన్‌ఇన్' కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారిణి సౌజన్య



సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మత్స్యకారుల అభివృద్ధి కోసమే రాయితీపై ప్రభుత్వం చేప పిల్లలను అందజేస్తుందని, చెరువులను గుత్తేదారులకు సహకార సంఘాలు అంటకడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా మత్స్యశాఖ అధికారిణి మిట్టగడపు సౌజన్య అన్నారు. బుధవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో మాట్లాడారు. మత్స్యసహకార సంఘాలు ఉన్న చోట చెరువులు, కుంటలపై గ్రామ పంచాయతీలకు అధికారం లేదని, పూర్తి స్థాయిలో మత్స్య సహకార సంఘాలు మాత్రమే చూసుకోవాలన్నారు.

న్యూస్‌టుడే: నేరేడుచర్ల మండలం దిర్శంచర్లలో ఉన్న కుంటలకు వేలం పాటలు నిర్వహించాలని ఎంపీడీవో ఒత్తిడి తీసుకొస్తున్నారు. వేలం పాటలు నిర్వహించుకుంటాం. **– నన్నెపంగ వెంకటమ్మ, దిర్శనచర్ల సర్పంచి, నేరేడుచర్ల మండలం**

అధికారిణి: దిర్శంచర్ల గ్రామంలో మత్స్యసహకార సంఘం ఉంది. గ్రామ పంచాయతీకి వేలం నిర్వహించే హక్కు లేదు. మత్స్య సహకార సంఘం మాత్రమే చేప పిల్లలను పెంచాలి.

న్యూ: మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం తీసుకునేందుకు ఎంత రుసుం ప్రభుత్వానికి చెల్లించాలి. చిలుకూరులో ఎక్కువ రుసుం తీసుకుంటున్నారు. **–బొమ్మకంటి వీరబాబు, చిలుకూరు**

అ: కొత్త సభ్యత్వానికి రూ.55 మాత్రమే బ్యాంకులో చెల్లించాలి. అంత కంటే ఎక్కువగా వసూళ్లు చేయకూడదు.

న్యూ: చేప పిల్లలు పోసి 8 నెలలు దాటింది. చేప పిల్లలకు పెరుగుదల కనిపించడం లేదు. కారణం ఏమిటి. **–అనిల్, నేరేడుచర్ల**

అ: చేపల క్వాలిటీలోనైనా తేడా ఉండాలి లేకపోతే నేల ప్రభావం వల్ల పెరుగుదల లేకపోవచ్చు.

న్యూ: చెరువులకు లీజ్ చెల్లించిన వారికేనా మత్స్యశాఖ సంక్షేమ పథకాలు.. చెల్లించకపోయినా కూడా పథకాలు ఇస్తారా. **–మర్రి రాములు, గరిడేపల్లి**

అ: చెరువుల లీజ్‌ను పూర్తి స్థాయిలో చెల్లించిన మత్స్య సహకార సంఘాలకు మాత్రమే సంక్షేమ పథకాలు వర్తిస్తాయి.

న్యూ: మత్స్యశాఖలో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల కోసం దరఖాస్తులు ఎప్పుడు చేసుకోవాలి. **–విజయకుమార్, తుంగతుర్తి**

అ: వారం రోజుల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

న్యూ: ఈటూరు గ్రామానికి మత్స్యశాఖ ద్వారా కమ్యూనిటీ హాల్ మంజూరైంది. నేటికీ నిధులు రావడం లేదు. ద్విచక్ర వాహనాలు ఎప్పుడు వస్తాయి. **– నంగునూరి యాదగిరి, ఈటూరు, నాగారం మండలం**

అ: కమ్యూనిటీ హాల్ మంజూరీ నల్గొండలో ఉంది. ఇటీవల కాలంలోనే లేఖ రాశాం. త్వరలో నిధులు వస్తాయి. ద్విచక్ర వాహనాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

న్యూ: మూసీ మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం ఉంది. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఎక్కడ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి. **నాగరాజు, సోలిపేట, సూర్యాపేట**

అ: సూర్యాపేట జిల్లాలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ మూసీ మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం ఉన్నట్లు అధికారిణి నుంచి ఏదైనా ధ్రువ పత్రం తీసుకురావాలి.

న్యూ: అనంతగిరి మండలం పాలవరంలో చేపల చెరువును గుత్తేదారులకు ఇచ్చేందుకు సంఘం సభ్యులు బేరసారాలు అడుతున్నారు. ఇవ్వవచ్చునా. **–స్వామి, పాలవరం, అనంతగిరి మండలం**

అ: చేపల చెరువును గుత్తేదారులకిస్తే సంఘం సభ్యత్వం రద్దు చేసి సీజ్ చేస్తాం. వందశాతం రాయితీ ఇచ్చి గుత్తేదారులకు ఇస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.

న్యూ: గ్రామ పంచాయతీ చెరువులకు చేప పిల్లలను ఇవ్వాలి, ఎప్పుడు ఇస్తారు. **–వెంకన్న, గట్టికల్, ఆత్మకూర్(ఎస్) మండలం**

అ: గ్రామ పంచాయతీ చెరువులకు చేప పిల్లలను ఇవ్వాడానికి స్పష్టత ఉండాలి. గొడవలు లేకుండా ఉన్నప్పుడే ఇస్తాం. త్వరలోనే చేప పిల్లలను అందిస్తాం.

న్యూ: గ్రామ పంచాయతీ చెరువులకు, కుంటలకు చేపపిల్లలను సరఫరా చేయాలి. **–బాబునాయక్, పాండ్యానాయక్ తండా, చివ్వెంల మండలం**

అ: నీటిపారుదల శాఖ నుంచి నీరు వచ్చిందా రాలేదా తెలుసుకున్న తర్వాతనే చేప పిల్లలను పంపిణీ చేస్తాం.

న్యూ: సూర్యాపేటలో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు. **–నల్లమేకల వెంకన్న, సూర్యాపేట**

అ: త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తాం.

దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ విద్యావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండలోని భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఎస్‌బీఐ- ఆర్‌ఎస్‌ఈటీఐ) ఆధ్వర్యంలో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల గ్రామీణ నిరుద్యోగ యువతీయువకులకు సీసీ కెమెరా సర్వీసింగ్ అండ్ రిపేరింగ్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆసంస్థ డైరెక్టర్ కె.విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. 13 రోజుల పాటు నల్గొండలో భోజన వసతితో కూడిన ఉచిత శిక్షణ అందజేయనున్నట్లు వివరించారు. 19- 35 ఏళ్లు ఉండి తెలుపు రేషన్‌కార్డు కల్గి ఉండి పదోతరగతి ఆపైన ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఎస్‌బీఐ ఆర్‌సేటీ రాంనగర్, మహిళా ప్రాంగణం, నల్గొండలో గురువారం సాయంత్రంలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9* సెప్టెంబరు
★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12* సెప్టెంబరు
★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15* సెప్టెంబరు

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857
వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతన శ్రేణి: రూ.16,400 - 49,870
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.
★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.
★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
  ✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.
  ✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90
★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.
★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.31460 - 84970
★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65
★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.
★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.
★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.
★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.
★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6
★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్
★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450
★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.
★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2
★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.
★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.
✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.
✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.
✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.
✪ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఛైర్ - 1.
✪ జువాలజీ - 1.
✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.
✪ మ్యాథమెటిక్స్ - 1.
✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)
✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).
✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: ***29 ఆగస్టు***

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8 × 20 men = 8 × 32 women
⇒ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2 D_2$
⇒ 8 × 32 = 16 × D_2
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
∴ Length of rectangle
= 2 × 32 = 64 cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
∴ Required ratio = 64 : 20 = 16 : 5

43. x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220
⇒ 5x + 20 = 220 ⇒ x = 40
Second lowest number of different set
= 2 × 40 – 37 = 43
∴ Required sum
= 42 + 43 + 44 + 45 + 46 = 220

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
∴ Required total fare
= Rs. (2 × 420 + 4 × 630) = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
∴ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
∴ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
= (14.5 – 6.6) × 1000 = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) × 1000
= Rs. 21900
∴ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
⇒ 5x(x – 3) – 3 (x – 3) = 0
⇒ (x – 3) (5x – 3) = 0
∴ x = 3 or $\frac{3}{5}$
II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
⇒ 4y (5y – 2) – 1 (5y – 2) = 0
⇒ (4y – 1) (5y – 2) = 0
∴ y $= \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, x > y

57. I. $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
∴ x ≥ y

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
⇒ 3 + 4 = x ⇒ x = 7
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
∴ x = y

59. I. 9x – 4x = 54.55 + 15.45
⇒ 5x = 70 ⇒ x = 14
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
⇒ y + 155 = 169
⇒ y = 169 – 155 = 14
∴ x = y

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
⇒ x (x + 6) + 5 (x + 6) = 0
⇒ (x + 5) (x + 6) = 0
∴ x = – 5 or – 6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
⇒ y(y + 4) + 3 (y + 4) = 0
⇒ (y + 3) (y + 4) = 0
∴ y = – 3 or – 4
Clearly, x < y

61. The pattern of the number series is :
7 × 2 + 6 = 20; 20 × 2 + 6 = 46
46 × 2 + 6 = 98
98 × 2 + 6 = 202
202 × 2 + 6 = 404 + 6 = **410**

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 =$ **77**

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
203 + 99 = **302**

64. (3) The pattern of the number series is :
435 – 9 × 9 = 354
354 – 9 × 8 = 282
282 – 9 × 7 = 219
219 – 9 × 6 = 165
165 – 9 × 5 = **120**

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 =$ **734**

Calculations (66 – 70):
∴ 25% = 75
∴ 100% $= \frac{75}{25} \times 100 = 300$
∴ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
∴ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
∴ Required answer = 1020

72. ? $= \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. ? $= \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
∴ Required answer = 40

75. ? $= \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
∴ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss}\%} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
∴ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
= 5 × 56 – 4 × 54 = 280 – 216 = 64

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
⇒ x + 245 = 325
⇒ x = 325 – 245 = 80

79. x + 4x + 5x + 60 = 360"
⇒ 10 x = 300° ⇒ x = 30
∴ Required difference = 5x – x
= 4x = 4 × 30 = 120"

80. On dividing 1740 by 88,
the remainder = 68
∴ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

హాయ్! బుజ్జీ!!



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించుకోవడం


- ఎమర్సన్

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

పదసంపద!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!



ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

కథ

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపిరాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.

నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చాడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?

a



b



c



ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6- పాత్ర, 7,3,4- గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! ఏది భిన్నం: c జతపరచండి: 1.సి 2.డి 3.బి 4.ఎ ఎవరు నేను: Problem

రైతులను ఆదుకోవడంలో విఫలం

భువనగిరి టౌన్, న్యూస్‌టుడే: రైతులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ఆరోపించారు. బుధవారం సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర రెండు రెట్లకు పెంచుతామన్న భాజపా, హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. దళితులు, మైనార్టీలపై కొనసాగుతున్న దాడులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా ఉన్నాయన్నారు. దాడుల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, ప్రశ్నించిన వామపక్ష పార్టీలపై నోరు పారేసుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రజాప్రతినిధులు చర్యలను ప్రజలు గమనిస్తున్నారని తగు సమయంలో ప్రజలే వారికి బుద్ధి చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మహ్మద్ జహంగీర్, నాయకులు మాటూరి బాల్‌రాజు, మంగ నర్సింహులు, రొడ్డ అంజయ్య, మల్లేష్, దాసరి పాండు, యాదగిరి, మహేందర్, కీసరి అరుణ, బట్టుపల్లి అనూరాధ, నర్సిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు**: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: జగన్మోహిని** (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి'**: ఘుమ ఘుమలు **'చెనా బీట్‌రూట్ మసాలా'**, మీచేతి వంట **'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ'**, జస్ట్ ఎ మినిట్ **'క్యాబేజ్ శాండ్‌విచ్'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2**(రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్** (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డీజే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డీజే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: **బ్రేక్ ఫాస్ట్ షో** - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, **ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు** – మంగుళూర్ బన్స్, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ** – పాలక్ రాజ్మా కర్రీ, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్)** - గోవన్ కోకోనట్ కేక్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – పాలకాయలు, **మ.12.30, రా.8.45: "కొ అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - పొట్లకాయ వడ కర్రీ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఆచారి రోస్టెడ్ చికెన్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్)** – ఆహతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - శెనగల బిళ్ళల కర్రీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – తెరియాకి చికెన్, **మ.2.30: చోటా షెఫ్** – ఎగ్ పకోడి, **సా.5.15: స్నాక్స్** – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **కడుపులో సునామీ... సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థ యాత్ర: **శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **కడుపులో సునామీ...** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..


భక్తి TV: **ఉదయం:** 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు: **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

maa: **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

జొన్న సాగులో మెలకువలు



జొన్నను ఖరీఫ్ పంటగా ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో విత్తుకోవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారిణి హారిక తెలిపారు. నల్లరేగడి, తేలికైన ఎర్ర నేలలు అనుకూలంగా ఉంటాయన్నారు.

రకాలు: సి.ఎస్.హెచ్-5, 6, 9, 13, పి.ఎస్.హెచ్-1, ఎ.ఎస్.హెచ్-1, పి.ఎస్.వి-1, సి.ఎస్.వి-15, నంద్యాల తెల్లజొన్న 3, ఎన్.జె -2169, ఎ.జె-140 తీపిజొన్న రకాలు విత్తవచ్చు. 105 నుంచి 115 రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఎకరాకు 15-20 కింటాళ్ల దిగుబడి వస్తుంది. సి.ఎస్.హెచ్ 5, 6, 9, 13 రకాల్లో కంకి కండె ఆకారంలో ఉండి బూజు తెగులు తట్టుకొంటాయి. అంతర పంటలను వేసుకోవచ్చు. ఎత్తు ఎక్కువగా పెరుగుతుంది. చొప్ప ఎక్కువగా వస్తుంది. కాండం తొలుచు పురుగును కొంత వరకు నివారిస్తుంది. గింజ తెల్లగా ఉంటుంది.

విత్తనం: ఎకరాకు 4 కిలోలు సరిపోతుంది.

విత్తనశుద్ధి : కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే ఎడం : వరుసల మధ్య 45 సెం.మీ, వరుసలో మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరంలో విత్తాలి.

ఎరువులు: పశువుల ఎరువు ఎకరాకు 4 టన్నులు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరాకు 12 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరాన్ని విత్తేటప్పుడు, పంట మోకాలు ఎత్తు పెరిగినప్పుడు.. 12 కిలోల నత్రజనిని పైపాటుగా వేయాలి.

నీటి యాజమాన్యం : తేలిక నేలల్లో వారానికి ఒకసారి, నల్లరేగడి భూముల్లో 15 రోజులకొకసారి తడి ఇవ్వాలి. పంట పూత, గింజ పాలు పోసుకునే సమయంలో నీరు తప్పకపెట్టాలి.

అంతర పంటలు : జొన్న, కందిలను 2:1 నిష్పత్తిలో వేసుకోవచ్చు.

అంతరకృషి : విత్తిన 30 రోజులకు గుంటక లేదా దంతితో అంతరకృషి చేయడం వల్ల పొలంలో తేమ నిలిచి మొక్కలు బాగా పెరుగుతాయి. విత్తిన రెండు వారాలలోపు ఒత్తు మొక్కలను తీసేయాలి. విత్తిన తదుపరి కలుపు నివారణకు.. ఎకరాకు కిలో పెండిమిథాలిన్ 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 3 రోజుల్లోపు పిచికారి చేయాలి. విత్తిన 15-20 రోజుల వ్యవధిలో 2, 4-డి ఎకరాకు 800 గ్రా., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

కనకాంబరానికి పురుగుల బెడద



కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందు వల్ల ఆకులు ముడుచుకుని ఊదారంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేప పిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసంపీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులి పురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రా. కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

సూదిమందు.. ఆరోగ్యం పొందు



హుజూర్‌నగర్, నూతనకల్ గ్రామీణం, న్యూస్‌టుడే: పిల్లలకు ప్రాణాంతకమైన వ్యాధులు తట్టు(మీజిల్స్), రుబెల్లా వ్యాధుల నివారణకు టీకాలు వేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు గురువారం నుంచి సెప్టెంబర్ 25 వరకు టీకాలు వేయనున్నారు. తట్టు, రుబెల్లా వ్యాధుల రహిత సమాజ ఏర్పాటుకు కృషి చేయనున్నారు. మిజిల్స్, రూబెల్లా వ్యాధులకు కలిపి ఒక్క ఎంఆర్ టీకా ఇప్పించడం వల్ల పిల్లలను ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి రక్షించవచ్చని వైద్యఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. వ్యాక్సిన్‌పై పిల్లల్లో చైతన్యం కల్పించేందుకు వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఎంఆర్ వ్యాక్సిన్ చాలా సురక్షితమైనది. మొత్తం 150 దేశాల్లో ఈ వ్యాక్సిన్‌ను చిన్నారులకు వినియోగిస్తున్నారు.

★ తట్టు, రుబెల్లా నివారణకు ఎంఆర్ టీకా

★ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు నేటి నుంచి పంపిణీ

తట్టు.. మెదడు సంబంధిత వ్యాధులకు దారితీయొచ్చు.. తట్టు(మీజిల్స్) అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. చిన్నారుల్లో వైకల్యాలకు, మరణాలకు కారణమవుతుందీ అంటువ్యాధి. ఇది సోకిన పిల్లలు దగ్గినా, తుమ్మినా పక్క పిల్లలకు వ్యాపిస్తుంది. రక్తహీనతకు, నరాల బలహీనతకు, అతిసారతో పాటు మెదడు సంబంధిత వ్యాధులు సంక్రమించే ప్రమాదముంది. అతి జ్వరం, ఎర్రటి దద్దుర్లు, దగ్గు, అతిగా ముక్కుకారటం, కళ్లు ఎర్రబడటం లాంటి లక్షణాలు కన్పిస్తే తట్టు వ్యాధి సోకినట్లు అనుమానించవచ్చు. వెంటనే సరైన చికిత్స చేయించుకోవాల్సి ఉంటుంది.

రుబెల్లా.. గుండె సంబంధిత లోపాలు కలిగించొచ్చు.. గర్భం దాల్చిన మహిళలకు తొలినాళ్లలో ఈ వ్యాధి వస్తే దీనివల్ల పిల్లలకు చెవుడు, మెదడు, బుద్ధి మాంధ్యం, గుండె సంబంధిత లోపాలు కలిగించే దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమించే అవకాశముంది. కొన్నిసార్లు గర్భస్రావం, మృత శిశువు జన్మించే ప్రమాదముంది.



నల్గొండలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న నర్సింగ్ విద్యార్థులు (పాతచిత్రం)

వీటి నిర్మూలన కోసం.. ఈ వ్యాధుల నివారణ కోసం ఒక నిర్దిష్ట కాలంలో అందరు పిల్లలకు ఉద్యమంలా టీకాలు వేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. గతంలో ఎలాంటి టీకాలు వేయించుకున్నా సరే.. ఈ టీకాలు వేయించాలని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. పోలియో చుక్కలు వేసినట్లుగానే అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరాల్లో టీకాలు వేస్తారు. రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

ప్రైవేటు పాఠశాలల్లో.. సాధారణంగా ప్రైవేటు పాఠశాలల్లో టీకాల లాంటి కార్యక్రమం జరగనివ్వరు. ఇతర చెడు ఫలితాలు వచ్చినపుడు తమ సంస్థకు అపకీర్తి వస్తుందని భావిస్తుంటారు. కానీ ఈసారి ప్రైవేటు పాఠశాలకూ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పిస్తోంది. టీకాల ప్రాధాన్యంపై ప్రచారం చేపట్టేందుకు అంగన్వాడీ, పాఠశాల, పీహెచ్‌సీ స్థాయిల అధికారులకు అవగాహన కల్పించారు.

జాగ్రత్తలూ తీసుకోవాలి.. టీకాలను కొద్దిమందికి వేయటం మంచిది కాదని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. అధిక జ్వరం, ఇతర తీవ్రమైన జబ్బులు, గతంలో టీకాలు వేసుకున్న సమయంలో అలర్జీ, ఇతర ఇబ్బందులు ఎదురైన వారికి ఈ టీకాలను వేయరు.

ఆరోగ్య భవిష్యత్తు కోసం టీకా

–కోటాచలం జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి, సూర్యాపేట



చిన్నారులకు మిజిల్స్, రుబెల్లా టీకాలను గురువారం నుంచి అందజేయనున్నాం. చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును ఈ టీకా కాపాడుతుంది. అంగన్‌వాడీ నిర్వాహకులు, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బందితోపాటు పాఠశాల ఉపాధ్యాయులకు అవగాహన, శిక్షణ తరగతులు పూర్తి చేశాం. 9 నెలల నుంచి 15 సంవత్సరాలు గల చిన్నారులను వైద్యసిబ్బంది గుర్తించారు. బడిబయట పిల్లల్ని సైతం గుర్తించి ప్రత్యేక రోజులలో వారికి టీకాలు అందజేయడానికి సన్నద్ధమయ్యాం. చిన్నారుల ఆరోగ్య ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపయోగపడే టీకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి.



కోదాడలో మట్టి వినాయక విగ్రహాలపై మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్

మట్టి విగ్రహాలనే పూజించండి

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: వినాయక చవితికి మట్టి విగ్రహాలనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్ పిలుపునిచ్చారు. బుధవారం గణేష్ ఉత్సవ కమిటీ పిలుపు మేరకు కోదాడలోని విశ్వకర్మ మట్టి వినాయక విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పురపాలక సంఘ కార్యాలయంలో పురపాలక ఛైర్‌పర్సన్, కమిషనర్‌లు కౌన్సిలర్లకు సమావేశాలు ఏర్పాటు చేసి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. విగ్రహాల తయారీలో నైపుణ్యం ఉన్న వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకొస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ సురేంద్రమోహన్‌ను మట్టి విగ్రహ నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో బిక్షూనాయక్, తహసీల్దార్ శ్రీదేవి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యాదా రమేష్, ప్రధాన కార్యదర్శి యశ్వంత్, శ్రీమన్నారాయణకాలనీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జయవరపు నరేందర్, సభ్యులు కొమరగిరి రంగారావు, అంబడికర్ర శ్రీను పాల్గొన్నారు.

నేటి నుంచి సెమిస్టర్ పరీక్షలు

ఎంజీయూ, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ, ఎంసీఏ, ఐఎంబీఏ, ఐపీసీ రెండో సెమిస్టర్, బీఈడీ, బీపీఈడీ నాలుగో సెమిస్టర్ పరీక్షలను గురువారం నుంచి నిర్వహించనున్నట్లు ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆకుల రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 3,500 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారని చెప్పారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు కొనసాగుతాయన్నారు.

విద్యార్థులు కలలు నిజం చేసుకోవాలి

సూర్యాపేట విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు కలలు కని వాటిని నిజం చేసుకోవాలని జిల్లా పాలనాధికారి కె.సురేంద్రమోహన్ అన్నారు. బుధవారం స్థానిక గండూరి జానకమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో రాత పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో 25వేల పుస్తకాలను అందజేస్తున్నందుకు భారత సేవాశ్రమ సంఘాన్ని ఆయన అభినందించారు. పదో తరగతి ఫలితాల్లో పాఠశాల మంచి ఉత్తీర్ణత సాధించిందని, ఈ సారి వందశాతం ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం విద్యార్థులకు రాతపుస్తకాలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి బి.వెంకటనర్సమ్మ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి జె.గ్లోరి, భారత సేవాశ్రమ సంఘం ప్రతినిధి వెంకటేశ్వర స్వామినంద, విశ్రాంత రైల్వే ఇన్‌స్పెక్టర్ గోపినాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, సీఆర్పీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్

నడిరోడ్డుపైనే ఆపన్నహస్తం

సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో కాళ్లు విరిగి వైద్య అవసరాల కోసం కావల్సిన ఆరోగ్యశ్రీ కార్డును కలెక్టర్ కె.సురేంద్రమోహన్ బుధవారం నడిరోడ్డుపైనే ఆర్జీదారులకు అందించి వారికి ఆపన్నహస్తాన్నందించారు. హుజూర్‌నగర్‌కు చెందిన మాడుగుల అన్నామేరి అనే మహిళకు గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగాయి. బాధితురాలు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విరిగిన కాళ్లకు శస్త్ర చికిత్స చేయడం కోసం ఆరోగ్యశ్రీ కార్డు కావాలని బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న జనహితకు వాట్సాఫ్ ద్వారా బాధితులు ఆర్జీ పెట్టుకున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు అందిన దరఖాస్తు విషయాన్ని జనహిత సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉన్న కలెక్టర్ అక్కడ నుంచే స్పందించి ఆర్జీదారులకు ఆరోగ్యశ్రీ కార్డు వెంటనే అందించే చర్యలు చేపట్టారు. సమావేశం ముగించుకొని తిరిగి వస్తుండగా ఆరోగ్యశ్రీ కార్డు తనకు రాత్రి 8 గంటలకు అందగానే ఆర్జీదారులను వెంటనే రప్పించి రాత్రి సమయమైనా కోదాడ సమీపంలోని ద్వారకా హోటల్ సమీపంలో రోడ్డు పక్కనే నిల్చొని బాధితురాలి సోదరునికి కలెక్టర్ అందించారు.

క్లిక్‌మనిపించుకో.. ఈనాడుతో పంచుకో..

అందమైన పల్లెలు.. ప్రకృతి అందాలు.. జీవం నిండిన చిత్రాలు.. హృదయాన్ని తాకే భావాలు.. ఇలా.. భిన్న కోణంలో, విభిన్నంగా ఉండి.. చూడగానే ఆకట్టుకునే ఛాయాచిత్రాలను మీరు తీశారా?. వాటిని ఇతరులతో పంచుకునే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తుంది. మీరు పంపిన వాటిల్లో ఉత్తమ ఛాయాచిత్రాన్ని ఎంపికచేసి ఈనెల 19న ఫొటోగ్రఫీ దినోత్సవం రోజున ప్రచురిస్తాం. ఈనెల 17లోపు మీ పేరు, ఊరుతోపాటు చిత్ర వివరాలను కింది నంబరుకు వాట్సప్ లేదా మెయిల్‌కు పంపవచ్చు.



వాట్సాప్ నెంబర్: 8008003609

మెయిల్ ఐడి: nalgondadesk@eenadu.net